ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 05, మే 2024 16 పేజీలు




# బీజేపీ, బీఆర్ఎస్‌కు కర్రుకాల్చి

# వాత పెట్టాలి

## ఖమ్మం ప్రజలు చైతన్యంతో విలక్షణమైన తీర్పు ఇస్తారు

వివరాలు 2

- రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి మళ్లీ కేసీఆర్ ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడగటానికి వచ్చాడు
- డిసెంబర్ 3 ఫలితాలు ఫైనల్ అయితే మే 13న జరిగే ఎన్నికలు సెమీ ఫైనల్
- ఈ నెల తొమ్మిదో తేదీలోపు అమరవీరుల సాక్షిగా రైతుబంధు అందిస్తాం
- మోడీ తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చాడు...
- పంద్రాగస్టులోగా రూ.2 లక్షల రుణమాఫీ కచ్చితంగా చేస్తాం
- రాములవారితో రాజకీయం చేస్తున్న మోడీని తరిమికొట్టాలి
- ఖమ్మం, మహబూబాబాద్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించండి
- కొత్తగూడెం బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**కొత్తగూడెం, మే 4 - ప్రభాతవార్త:** దేశంలో మోడీ... రాష్ట్రంలో కేసీఆర్ పదేళ్ల పాలనలో ప్రజలను నట్టేట ముంచారని, అందిన కాడికి దోచుకొని ఈసారి ఎన్నికల్లో ఓట్లు అడగటానికి ఎలా వస్తారని, ఇలాంటి వారికి బుద్ధి చెప్పాలంటే కర్రుకాల్చి వాత పెట్టాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి, మహబూబాబాద్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ల విజయాన్ని కాంక్షిస్తూ కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్‌గాంధీలు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రామసహాయం రఘురామిరెడ్డిని



## ముంచేసిన వాన

- అకాల వర్షం... అపార నష్టం...
- కూలిపోయిన రేకుల ఇళ్లు.. లబోదిబోమన్న బాధితులు
- గూడు లేక రోడ్డున పడ్డ వైనం
- పంటలను కాపాడుకునేందుకు పరుగులు తీసిన రైతన్నలు



16వ పేజీలో...

## మానుకోటలో ఎవరిది పాగా ..!?

భద్రాచలం, ప్రభాతవార్త :

- కారు జోరా ..?
- కాంగ్రెస్ హోరా ..?
- కమల వికాసమా ..?
- 9 రోజులే ఎన్నికల గడువు
- ఆసక్తిగా మానుకోట రాజకీయాలు




8వ పేజీలో...



# బీజేపీ, బీఆర్ఎస్‌లకు కర్రుకాల్చి వాత పెట్టాలి



**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ ఎన్నికల బరిలో దించారని, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన ఇంత పెద్ద ఎత్తున సభను ఏర్పాటు చేసి ఎర్రటి ఎండలను లెక్క చేయకుండా కాంగ్రెస్ పార్టీని ఎన్నికల్లో దేశంలోనే అత్యధిక మెజార్టీని ఇచ్చేందుకు తరలివచ్చిన అందరికీ సీఎం రేవంత్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. రఘురాంరెడ్డికి అండగా నిలవడానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సహచర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం జిల్లాలోని అందరూ శాసనసభ్యులు, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి, రాష్ట్ర, జిల్లా నాయకులు, అందరూ కలిసి కట్టుగా ఇండియా కూటమిని ఈ దేశంలో అధికారంలోకి తేవాలన్న ఆలోచనతో రాహుల్‌గాంధీని దేశ ప్రధాని చేయాలన్న ఆలోచనతో ఈరోజు మీరందరూ రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మీ అందరినీ చూసిన తర్వాత సంపూర్ణ నమ్మకం కలిగిందని, దేశంలోనే మొదటి ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ రావి నారాయణరెడ్డికి వచ్చిందని, నల్గొండ గడ్డ నుంచి వరంగల్ ప్రాంతం నుంచి, తెలంగాణ రాష్ట్రం నుంచి ఎన్నుకున్నారని, అదే స్ఫూర్తితో ఈనాడు దేశంలోనే అత్యధిక మెజార్టీ ఇచ్చిన పార్లమెంట్ నియోజకవర్గంగా చరిత్రలో నిలిచిపోతుందని, ఖమ్మం సోదరులందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఎంతో చరిత్ర కలిగింది ఖమ్మం జిల్లా అని అన్నారు. నాడు 1969 తెలంగాణ ఉద్యమం ఖమ్మం పాల్వంచ నుంచే ప్రారంభమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లాలో 2014, 2018, 2023 ఎన్నికలను నిశితంగా పరిశీలిస్తే ఈ ప్రాంత ప్రజలు ఎంత చైతన్యవంతులో, విలక్షణమైన తీర్పు ఇస్తారో అది స్పష్టమైందన్నారు. అందరికంటే ముందే ఈ నియోజకవర్గ ప్రజలు గుర్తించి ఓట్ల ద్వారా మంచి తీర్పు ఇస్తున్నారన్నారు. నయవంచన,నక్కజిత్తుల మాటలకు ఈ జిల్లా ప్రజలు లొంగలేదని, కేసీఆర్ కుట్రలను పసిగట్టి ఆయన దుర్మార్గాన్ని పాతిపెట్టింది ఖమ్మం జిల్లాయే అన్నారు. మీ చైతన్యం, మీ పోరాటం, మీ పట్టుదల తెలంగాణ ప్రాంతానికి ఆదర్శం అన్నారు. దేశ రాజకీయాలకు దిక్సూచి ఖమ్మం జిల్లా. 2014 నుంచి 2023 వరకు తొమ్మిదిన్నర సంవత్సరాలు రైతు వ్యతిరేక నల్ల చట్టాలు వచ్చినప్పుడు, జీఎస్టీ బిల్లు చేసినప్పుడు, ప్రతీ సందర్భంలో ఇక్కడ కారు గుర్తుపై ఓట్లు వేయించి ఢిల్లీలో కమలం గుర్తుకు తాకట్టు పెట్టిన చరిత్ర కేసీఆర్‌దే. తెలంగాణలో గూడుపుఠాణి జరుగుతోందని, బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నారని, దానిని తిప్పికొట్టాల్సిన బాధ్యత ఖమ్మం, మెహబూబాబాద్ జిల్లాల కార్యకర్తలపై ఉందన్నారు. కారు పాత సామాన్లకు తూకం కింద కిలోల కింద అమ్మాల్సిందే. మరలా కారు రావడం కష్టమని, కేసీఆర్ మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. నమ్మించి మోసం చేయడంలో కేసీఆర్‌ను మించినవారే లేరని దుయ్యబట్టారు. కేసీఆర్ కథ అయిపోయిందని అన్నారు. డిసెంబర్ 3న వచ్చిన ఫలితాలు సెమీ ఫైనల్స్ మాత్రమేనని, మే 13న జరిగే ఎన్నికలు ఫైనల్స్ అని, ఈ ఫైనల్స్‌లో తెలంగాణ వర్సెస్ గుజరాత్ టీమ్‌లు పోటీ పడుతున్నాయని, గుజరాత్‌ను ఓడించాలని, రాహుల్‌ని గెలిపించుకుందామని అన్నారు. మీ రక్తాన్ని చెమటగా మార్చి భుజాలు కాయలు కాసేలా జెండాలు మోసి మీరంతా కదన రంగంలో దిగి కార్మోన్ముఖులై ముందుకు రావాలని, హస్తం గుర్తు అభ్యర్థులు లక్షలాది మెజార్టీతో గెలుస్తారని అన్నారు. తెలంగాణకు తీవ్రంగా అన్యాయం చేసింది బీజేపీ పార్టీయే అని అన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా నరేంద్రమోదీ తెలంగాణను అవమానించారని అన్నారు. తెలంగాణకు బీజేపీ గాడిద గుడ్డు ఇచ్చింది... ఇవాళ్ల బీజేపీకి మనం ఓటు వేద్దామా... కర్రుకాల్చి వాత పెడదామా... అని అడిగారు. 7 లక్షల కోట్ల అప్పుతో దివాళా తీసిన సంసారం. మాపై 7 లక్షల కోట్ల అప్పు చేశారు. ప్రతీ నెలా మొదటి తేదీన జీతాలు, పెన్షన్లు ఇస్తున్నాం. నువ్వు చేసిన అప్పులు కడుతున్నాం. నువ్వు తెలంగాణ రాష్ట్రాన్ని మొత్తం దోచ్చితిన్నవ్. రైతు భరోసా పథకంలో వారి ఖాతాల్లో జమ చేస్తున్నాం. మిగిలిన రైతులకు కూడా రైతుబంధు ఇస్తాం. 69 లక్షల మంది రైతులకు రైతు భరోసా ఇచ్చాం. మిగతా 4 లక్షల మందికి ఈ నెల 8వ తేదీ లోపు ప్రతీ చివరి రైతులందరికీ రైతుభరోసా పథకానికి మిగిలిన బకాయిలను చెల్లించుకుంటామన్నారు. కేసీఆర్ పెట్టిన అప్పుల కుంపటిని దించేందుకు నానా కష్టాలు పడుతున్నాం. సోయిలేకుండా, సన్నాసి మాటలు మాట్లాడుతున్నాడు కేసీఆర్. మే 9వ తేదీన అమరవీరుల స్థూపం సాక్షిగా చర్చ పెడతాం కేసీఆర్ వస్తవా... ఏ రైతుకు అయినా ఈ నెల 9వ తేదీలోపు రైతుబంధు పడకుండా బకాయి ఉంటే అమరవీరుల స్థూపం సాక్షిగా ముక్కు నేలన రాసుకొని క్షమాపణ చెప్తానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అలాంటి వ్యక్తి రాష్ట్రంలో ప్రధానప్రతిపక్ష పార్టీగా ఉండటం మన దురదృష్టకరమని అన్నారు. పంద్రాగస్టు లోపులా భద్రాచలం రాములవారి సాక్షిగా రైతులకు రాష్ట్రంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసి ఈ రాష్ట్రానికి పట్టిన చీడపీడ, శనీశ్వరరావులను సిద్దిపేటలోనే పాతిపెట్టేలా రైతు రుణమాఫీ చేసి చూపిస్తామన్నారు. దూలం లెక్క పెరిగిండు కానీ దూడకున్న బుద్ధికూడా హరీష్‌రావుకు కూడా లేదని అన్నారు. తెలంగాణ రైతాంగానికి మాట ఇస్తున్నామన్నారు. అందరికీ ఆసరా పెన్షన్లు ఈ నెల 9వ తేదీలోపు ఇస్తామన్నారు. ఓట్ల కోసమే ఇలాంటి రాజకీయాలు చేస్తున్నారని, ఆబద్దాలు చెప్పి ఓట్ల కోసం కల్లబొల్లి మాటలు చెప్తున్న కేసీఆర్‌కు దింపుడుకల్లం సిద్ధమైందన్నారు. బీజేపీ... 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తారు, రిజర్వేషన్లు ఇవ్వరని అన్నారు. దుశ్యంత్‌కుమార్ గౌతమ్ అనే వ్యక్తి బీజేపీ ప్రధాన కార్యదర్శి జాతీయ స్థాయిలో ప్రభుత్వం వచ్చిన వెంటనే రాజ్యాంగాన్ని మారుస్తామని ఇంటర్వ్యూలో చెప్పారని అన్నారు. మేం చెప్పింది తప్పు అయితే అందరూ పరిశీలించుకోవాలన్నారు. దళితులు, గిరిజనులు, ఎస్సీ,ఎస్టీ,బీసీలకు రిజర్వేషన్లు మార్చాలని కుట్రలు జరుగుతొందని, బీజేపీని తరిమికొట్టాలని అన్నారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే రిజర్వేషన్లు పెరుగుతాయి. బీజేపీకి వేసే ప్రతీ ఓటు రిజర్వేషన్లపై పోటుగా మారుతుందన్నారు. మూడు లక్షలకుపైగా మెజార్టీతో గెలిపించాలని అన్నారు.

**– ప్రజలకు చెప్పిన హామీలు అమలు చేసి చూపిస్తాం : మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి**

మారుమూల ప్రాంతాల నుంచి వచ్చిన కార్యకర్తలందరికీ హృదయపూర్వక నమస్కారాలు తెలిపారు. కొత్తగూడెం శాసనసభ నియోజకవర్గం రాజకీయంగా ఎంతో చైతన్యవంతమైంది. కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న ప్రాంతం కూడా కొత్తగూడెమే. గత శాసనసభ ఎన్నికల్లో గెలిపించుకున్నారన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కూడా అదే స్థాయిలో మిత్రపక్షాలు, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మూతపడిన పరిశ్రమలను తిరిగి ప్రారంభించి స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఎన్నికల్లో ఓడిపోయి ఫామ్‌హౌస్‌లో పడుకున్న వ్యక్తి ఇప్పుడు తెలంగాణ మొత్తం తిరిగి ఓట్లు అడుగుతున్నారని, సింగరేణికి ఎలాంటి మేలు చేయకుండా మొత్తం నష్టమే చేశారన్నారు. సింగరేని బొగ్గు బావులు సింగరేణికి రానీయకుండా అడ్డుపడింది బీఆర్ఎస్ పార్టీయే అన్నారు. యావత్ మంత్రివర్గం కూడా సింగరేణి పరిశ్రమ ప్రాంతాల్లో ఉన్నటువంటి ఏ ఒక్క బొగ్గు బావిని కూడా ప్రైవేట్ వ్యక్తుల పాలు కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. నిరంతరం విద్యుత్ సరఫరాను అందిస్తున్నామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు కుట్ర పూరితంగానే వ్యవహరిస్తున్నాయి. దేశాన్ని దోచుకోవడానికి ఈ రెండు పార్టీలు చూస్తున్నాయన్నారు. రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ప్రతీ ఒక్క కార్యకర్త కార్యోన్ముఖులు కావాలని అన్నారు.

**– కేసీఆర్, మోదీలు ఒకే తాను బట్ట: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

రాష్ట్రంలో సీఎం కేసీఆర్, దేశంలో నరేంద్రమోదీ ఇద్దరు ఒకే తాను బట్ట అని, ఇద్దరూ కలిసి రాష్ట్రాన్ని, దేశాన్ని దోచుకున్నారని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధ్వజమెత్తారు. పదేళ్ల పాటు పాలన చేసిన సమయంలో రైతుల కష్టసుఖాలు పట్టని కేసీఆర్ పదవి లేకపోయే సరికి రైతుల పక్షాన ఉండి పోరాటం చేస్తానని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. రైతుబంధు ఇచ్చామని చెప్పి బడా రైతులను మేలు చేశారే కానీ దీనివల్ల అసలైన అర్హులైన వారికి ఏ మేలు జరగలేదని అన్నారు. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి ప్రజలను అల్లకల్లోలం చేశారని, అలాంటి వ్యక్తులను ఈసారి ఎన్నికల్లో దగ్గరకు కూడా రానివ్వవద్దని అన్నారు. రామసహాయం రఘురామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**– ఈ నెల 8 తేదీకల్లా రైతుబంధు అందజేస్తాం : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని, రాష్ట్రంలో మిగిలిన రైతులందరికీ ఈ నెల 8వతేదీ కల్లా రైతుబంధు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన కేసీఆర్ ఇప్పుడు ప్రజల ముందుకొచ్చి మీకు న్యాయం జరిగేలా చూస్తానని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. ఆయన చేసిన అప్పులను తీర్చేందుకు నానా తంటాలు పడుతున్నామని అన్నారు. ఎవరై అధైర్యపడొద్దని అన్నారు. పంద్రాగస్టు నాటికి రూ.2 లక్షల రైతు రుణాలను మాఫీ చేసే తీరుతామని, ఇందుకోసం అన్ని రకాల కసరత్తు జరుగుతోందని అన్నారు. శాసనసభ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పునే లోక్‌సభ ఎన్నికల్లో కూడా పునరావృతం అయ్యేలా చూడాలని, బీఆర్ఎస్, బీజేపీ మోసాలకు చెక్‌పెట్టే రోజులు దగ్గరపడ్డాయన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుందామని అందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపీ రేణుకా చౌదరి, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

---

# జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్ ముమ్మర తనిఖీలు

**ఎన్నికల నేపథ్యంలో**

**నిఘా నీడన పట్టివేత**

**రూ.92,75,708లక్షలు స్వాధీనం**

క్రైం ఖమ్మం, మే 4, ప్రభాతవార్త:



పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. సరిహద్దుచెక్‌పోస్టుల్లో పటిష్ట చర్యలు చేపడుతూ నిఘా నీడన నగదు మద్యం, లిక్కర్, బాటిల్ సైతం స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 13వ తేదిన పోలింగ్ జరగనున్న దృష్ట్యా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పోలీస్ కమీషనర్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ మార్గాల్లో విరామం లేకుండా నోడల్ అధికారుల పర్యవేక్షణలో తనిఖీలను ఉధృతం చేశారు. సంఘటన ప్రాంతాల్లో పట్టుకున్న మద్యం బాటిళ్లను లెక్కించి అక్కడిక్కడే కేసులు నమోదు చేస్తున్నారు. మరో వైపు వాహనాల తనిఖీల్లో నగదును సైతం పట్టుకొని స్వాధీనం చేసుకుంటున్నారు. శనివారం నిర్వహించిన దాడుల్లో సమాచారం మేరకు రూ.92,75,708లక్షల రూపాయలు లిక్కర్ మద్యం కలిపి పట్టుకున్నట్లు నోడల్ అధికారి తెలిపారు.

# నేర ప్రవృత్తి కట్టడికి చర్యలు

**- కమిషనర్ సునీల్‌దత్**

క్రైం ఖమ్మం, మే 4, ప్రభాతవార్త:

సమాజంలో రోజురోజుకు పెరిగిపోతున్న నేరప్రవృత్తి కట్టడికి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ వెల్లడించారు. ప్రజల దనమాన ప్రాణాల పరిరక్షణే ధ్యేయంగా ఏర్పాటు చేసిన డయల్ 100 ఖమ్మంకు వివిధ విభాగాలకు అందిన కాల్స్ వివరాలను తెలిపారు. ఖమ్మం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు 4485మంది ప్రజలు వినియోగించుకున్నారని పేర్కొన్నారు. వీటిలో 91కాల్స్‌ని ఎఫ్ఐఆర్‌లో నమోదు చేయడం జరిగిందని వీటిలో హత్యాయత్నం కింద ఒకటి మహిళల వేదింపులు 6, సాధారణ నేరాలు 30, దొంగతనాలు 6, ప్రమాదాలు 19, అనుమానస్పద మరణాలు 4తో పాటు మరో 25 ఇతర కేసులు గుర్తించినట్లు తెలిపారు.



# ఇద్దరు వేటగాళ్లను అదుపులోకి తీసుకున్న ఫారెస్ట్ అధికారులు

మధిరరూరల్/ఎర్రుపాలెం, , ప్రభాతవార్త:

ఖమ్మంజిల్లా మధిర రేంజ్ పరిధిలోని ఎర్రుపాలెం మండలం భీమవరం రిజర్వు ఫారెస్ట్ కంపార్ట్మెంట్ నెంబర్ 64లోని అయ్యవారిగూడెం గ్రామంలో శుక్రవారం రాత్రి వేటకు ప్రయత్నించిన ఇద్దరు వేటగాళ్లను ఫారెస్ట్ రేంజ్ అధికారి విజయలక్ష్మీ ఆధ్వర్యంలో అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా ఫారెస్ట్ అధికారి సిద్దార్ధ్ విక్రమ్‌సింగ్ తెలిపారు. శనివారం మధిరలోని అటవీశాఖ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉప్పల నేతృత్వంలోని ఫారెస్ట్ అధికారుల బృందం విశ్వసనీయ సమాచారం మేరకు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బెమ్మారం సంఘటనాస్థలానికి చేరుకొని వేట కోసం అడవిజంతువుల వేటలో ఉన్న వేటగాళ్లను పట్టుకున్నామని వివరించారు. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లాకు చెందిన శ్రీనివాస్, పి.కృష్ణారావు, పి.మారేశ్వరరావులను అదుపులోకి



తీసుకున్నామని ఖమ్మంజిల్లా మధిర మండలానికి చెందిన వ్యక్తి పరారీలో ఉన్నాడని తెలిపారు. వేటగాళ్ల వద్ద నుంచి రెండు ద్విచక్రవాహనాలు, తుపాకీ, బులెట్లను స్వాధీనం చేసుకుని తెలిపారు. వన్యప్రాణుల సంరక్షణ చట్టం కింద వారిని అరెస్టు చేసి మధిర క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచినట్లు పేర్కొన్నారు. వేటగాళ్లను పట్టుకోవడంలో చొరవ చూపిన మధిర ఎఫ్ఆర్వో విజయలక్ష్మీ, యూ.సురేష్, బి.నాగేశ్వరరావు, రమేష్, సురేష్, శ్రీనివాస్, రాజేందర్, రాంబాబులను ఆయన అభినందించారు. వీరందరికి రాష్ట్రస్థాయిలో అవార్డులు అందించేందుకు సిఫార్సు చేయనున్నట్లు సిద్దార్థ్ విక్రమ్‌సింగ్ తెలిపారు.

# మెలకువలతో అధిక లాభాలు

### ఉద్యానవనశాఖ అధికారి అనితశ్రీ

మరిపెడ,మే4,ప్రభాతవార్త

ఆయిల్‌ఫామ్ సాగుచేస్తున్న రైతులు మెలకువలు తెలుసుకొని ఆధునిక పరికరాలతో సేద్యం చేస్తే అధిక లాభాలు ఆర్జించవచ్చుని డోర్నకల్ నియోజకవర్గ ఉద్యానవనశాఖ అధికారి అనితశ్రీ అన్నారు. శనివారం మండలంలోని ఎల్లంపేట గ్రామంలో ఆయిల్‌ఫామ్ తోటలను పరిశీలించి రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ వేర్లు భూమికి సమాంతరంగా పెరిగే వేరు వ్యవస్థ అని వేరు రెండు అడుగుల లోతు మాత్రమే ఉంటుందన్నారు. ప్రస్తుత వేసవిలో నీరును దఫదఫాలుగా అందించాలని తోటలో భూమిని దున్నవద్దన్నారు. మొక్కల చుట్టూ జనుము విత్తుకొని వేడి గాలుల నుండి



మొక్కలను కాపాడుకోవచ్చన్నారు. జనుము పూత వచ్చిన తర్వాత ముక్కలుముక్కలుగా కోసి చెట్టు చుట్టూ వేసుకోవాలన్నారు. మొక్కల పాదులలో తేమ ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఆయిల్‌ఫామ్ ఉప ఉత్పత్తులైన గెలల పీచు, ఖాళీ గెలలను ముల్చింగ్‌గా వాడాలని తద్వారా సేంద్రియ పదార్థం భూమిలో లభిస్తుందన్నారు. ఆయిల్‌ఫామ్ తోటలో నీటి కుంటలు, నీరు నిల్వ ఉండే నిర్మాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆమె వెంట రైతులు తదితరులు ఉన్నారు.

## వేసవి బారి నుండి ఆయిల్‌ఫామ్ తోటలను కాపాడుకోవాలి

### -జిల్లా ఉద్యాన,పట్టుపరిశ్రమ అధికారి జినుగు మరియన్న



మహబూబాబాద్,మే4,ప్రభాతవార్త

వేసవిలో రోజురోజుకు ఉష్ణోగ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఆయిల్‌ఫామ్ తోటను ఎండ బారి నుండి కాపాడుకోవాలని జిల్లా ఉద్యాన,పట్టుపరిశ్రమ అధికారి జినుగు మరియన్న రైతులకు సూచించారు. శనివారం జిల్లాలోని పలు మండలాల్లో ఉద్యానవనశాఖ అధికారి సిహెచ్ రాకేష్‌తో కలిసి పర్యటించి ఆయిల్‌ఫామ్ తోటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. వేసవిలో యాజమాన్యం, కలుపు యాజమాన్యం, గ్రీన్ మ్యాన్యూర్ (పచ్చిరొట్ట ఎరువులు), అంతర్ పంటల గురించి, ఎరువుల వాడకం, పూ గుత్తుల తొలగింపు వంటి వాటిపై రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా నూతన రైతులు పంటమార్పిడి చేసి మార్కెట్ డిమాండ్ ఉన్న ఆయిల్‌ఫామ్, ఉద్యాన పంటలు, మల్బరీ తోటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయిల్‌ఫెడ్ అధికారులు రాములు, ప్రశాంత్, రైతులు నర్సింహరెడ్డి, అనిల్ తదితరులు ఉన్నారు.

## అనారోగ్యంతో హెడ్ కానిస్టేబుల్ మృతి

క్రైం ఖమ్మం, మే 4, ప్రభాతవార్త:



ఖానాపురం హావేలి పోలీస్ స్టేషన్ పరిధిలోని అగ్రహారం కాలనీలో నివాసం ఉంటున్న ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎం.జ్ఞాన సుందర్‌రావు అనారోగ్యంతో మృతి చెందారు.సమాచారం తెలుసుకున్న జిల్లా పోలీస్ అధికారి యంత్రాంగం మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు నివాసానికి చేరుకున్న తోటి పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. శాఖపరంగా అందవల్సిన ప్రయోజనాలు ప్రభుత్వపరంగా త్వరితగతిన అన్ని చర్యలు తీసుకుంటామని దహన సంస్కారాలు నిమిత్తం రూ. 20వేలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. పోలీస్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీ వెంకటేశ్వర్లు ఆర్‌వలు కామరాజు, మోహన్‌రావు తమ సహచర హెడ్ కానిస్టేబుల్ ఆకస్మిక మృతితో తీవ్ర దిగ్భాంతి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# నేరాలు-దారుణాలు

## ముష్టికుంట్లలో సుబాబుల్ తోట దగ్ధం





బోనకల్, మే 04 ప్రభాతవార్త

మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో సర్వే నెంబర్ 24, 28లో ఊట్ల నరేందర్‌బాబుకు చెందిన 6 ఎకరాల 26 కుంటలో సుబాబుల్ తోట దగ్ధమైంది. రూ.7 లక్షల విలువ చేసే చేతికొచ్చిన సుబాబుల్ తోట పూర్తిగా కాలిపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారని బాధితులు తెలిపారు. ఈ సంఘటనపై స్థానిక ఎస్ఐకు నరేంద్రబాబు తండ్రి నాగభూషణం ఫిర్యాదు చేశారు.

## పరిహారం ఇవ్వాలి

ముష్టికుంట్లలో సుబాబుల్ తోట దగ్ధం అయి తీవ్రంగా నష్టపోయిన రైతుకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, కార్యదర్శి జక్కుల రామారావు ప్రభుత్వాన్ని కోరారు. చేతికొచ్చిన పంట పూర్తిగా కాలిపోవడం బాధాకరమైన విషయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు ఈ విషయంపై విచారణ జరిపి చర్య తీసుకోవాలని వారు కోరారు.

## సీతారామా కాలువలో పడి వ్యక్తి మృతి

చంద్రుగొండ, మే 4 - ప్రభాతవార్త:



మండలంలోని బెండాలపాడు గ్రామంలో జరుగుతున్న సీతారామా కాలువలో పడి సంతోష్‌కిలో (45) అనే వ్యకినత మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి... ఒరిస్సా రాష్ట్రం నీలపురి గ్రామం చిత్రకొండ మండల మల్కాజిగిరి జిల్లాకు చెందిన సంతోష్‌కిలో స్నానానికి సీతారామా కాలువలోకి దిగి ఈత రాకపోవడంతో గుండంలో చికుకున్నాడు. అతనితో పాటు మరో తొమ్మిది మంది కూలీలు పనుల నిమిత్తం బెండాలపాడు వచ్చారు. శనివారం ఉదయం కాలువలో పడి సంతోష్‌కిలో మృత్యువాత పడ్డాడు. సమీపంలోని వారు వచ్చి కాలువలో పడిన వ్యక్తిని బయటికి తీసి చూసే సరికి అప్పటికే మృతి చెందాడు. మృతుడి కుమారుడు వన్‌వాస్ కిలో ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ ఆదినారాయణ తెలిపారు. మృతదేహాన్ని కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## ప్రమాదవశాత్తు పెయింటర్ మృతి

రఘునాథపాలెం, మే 4, ప్రభాతవార్త:

ప్రమాదవశాత్తు అస్సాం రాష్ట్రానికి చెందిన హుస్సైన్ అనే యువకుడు పెయింటర్ వృత్తి చేసుకుంటూ జరిగిన రైలు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. రఘునాథపాలెం మండలం పాపటపల్లి రైల్వేలైన్ మార్గంలో ప్రయాణిస్తున్న రైలు నుంచి జారిపడి మృత్యువాత పడ్డారు. మృతుడు హుస్సైన్ మరో ముగ్గురితో కలిసి గౌహతి నుంచి రైలులో విజయవాడకు చేరుకున్నారు. తెల్లవారుజామున పాపటపల్లి సమీపంలో రైలు నుంచి జారిపడి మృతి చెందిన విషయం మరో ముగ్గురు సహచర కూలీలతో గుర్తించారు. అదే సమయంలో చైన్‌లాగి రైలును ఆపిన తోటి ప్రయాణికులు చీకట్లో ఘటనా స్థలానికి చేరుకుంటానికి భయపడిపోయారు. తెల్లవారు అయ్యాక సికింద్రాబాద్ చేరిన సహచర మిత్రుడు తమ మేస్త్రితో కలిసి ఖమ్మం చేరుకొని మహిళ పోలీసులను సంప్రదించారు. ఈ మేరకు రైల్వే హెడ్‌కానిస్టేబుల్ సత్యనారాయణ రెడ్డి ఫిర్యాదును సేకరించి దర్యాప్తు

## కారు, బైక్ ఢీ

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తున్న లలిత కారును బైక్ ఢీకొంది. శనివారం ఎంపిడిఓ లలిత తన సొంత కారు టిఎస్ 30 డి 5519లో ముత్తారం కార్యాలయంకు వస్తుండగా, మైదంబండ గ్రామ సమీపంలోని ఓ మూల మలుపు వద్ద ముత్తారం-బేగంపేట ప్రధాన రహదారిపై కారును ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ఈ సంఘటనలో కారు,



ద్విచక్ర వాహనం భాగం డ్యామేజ్ అయ్యాయి. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు.




## ప్రముఖ వైద్యుడు డా.శ్రీధర్‌వర్మకు ఘననివాళి

### -నివాళులు అర్పించిన పలువురు ప్రముఖులు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని ప్రముఖ వైద్యుడు డా.శ్రీధర్‌వర్మ ఎం.ఎస్ ఏప్రిల్ 24వ తేదీన గుండెపోటుతో మరణించిన విషయం విధితమే. కాగా ... శనివారం పట్టణంలోని రాజులసత్రంలో శ్రీధర్‌వర్మ దశదినకర్మలు జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలో వైద్యులు, ప్రముఖులు దశదినకర్మలలో హాజరై శ్రీధర్‌వర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. శ్రీధర్‌వర్మ తండ్రి డా.బి.సుబ్బరాజు, సోదరుడు డా.బి.వి.సీతారామరాజులను పరామర్శించి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని తమ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. సంతాపం తెలిపిన వారిలో లయన్ గాదె మాధవరెడ్డి, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, సీపీయం పార్టీ నాయకులు ఎం.బి.నర్సా రెడ్డి, బండారు శరత్‌బాబు, రజిని టాప్ రాము, తుమ్మలపల్లి సతీష్, ఫార్మాసిస్టు కొండా నాగేంద్ర, ఎడమకంటి రోశిరెడ్డి, సిటీకేబుల్ అధినేత కోడూరి సత్యనారాయణ, పలువురు వైద్యులు, న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రముఖులు ఉన్నారు.

## బ్రాంచ్ మేనేజర్‌కు ఘనసన్మానం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం ఎల్‌ఐసీ బ్రాంచ్ మేనేజర్‌కు లియాఫి 2924/2000 ఆధ్వర్యంలో శనివారం ఘనసన్మానం చేశారు. భద్రాచలం బ్రాంచ్ మేనేజర్‌గా పనిచేసి హైదరాబాద్ మేనేజర్స్ సేల్స్‌గా వెళుతున్న సందర్భంలో సన్మానం చేశారు. భద్రాచలం ఎల్‌ఐసీ యూనియన్ అధ్యక్షుడు వేముల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ .. బ్రాంచ్ మేనేజర్ అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎల్‌ఐసీ సంఘం ప్రెసిడెంట్ వేముల వెంకటేశ్వరరావు, సెక్రటరి పులిగల రమేష్, ట్రెజరర్ తుంగల రవి, సీనియర్ గౌరవ ఏజెంట్ వెంకటాచారి, గౌరవ అధ్యక్షుడు రాధాకృష్ణ, బాగా రమేష్, వీరభద్రరావు, సింగ్ శంకరయ్య, ఎల్‌ఐసీ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు

నర్సంపేట, మే 4, ప్రభాతవార్త



రాబోయే లోక్‌సభ ఎన్నికలలో ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటును వినియోగించుకోవడం కోసం పట్టణంలో ఎన్నికల అధికారి ఆర్డీవో ఆధ్వర్యంలో సౌకర్యం ఏర్పాటు చేశారు. ఇందుకోసం ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్‌ను శనివారం స్థానిక ఆర్డీవో కృష్ణవేణి, డివిజన్‌లోని పలువురు తహసీల్దార్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఎల్‌ఐసీ బ్రాంచ్ మేనేజర్‌ను సన్మానించిన ఏజెంట్లు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం ఎల్‌ఐసీ మేనేజర్ గోపాలకృష్ణ హైదరాబాద్‌కు బదిలీపై వెళ్తున్న సందర్భంగా శనివారం ఎల్‌ఐసీ ఏజెంట్స్ సమాఖ్య (లియాఫీ -1964) ఆధ్వర్యంలో ఎల్‌ఐసీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మేనేజర్ చేసిన సేవలను కొనియాడారు. లియాఫీ యూనియన్ అధ్యక్షుడు వర్మ అధ్యక్షతన జరిగిన ఈ సభలో పరిమి శ్రీనివాసరావు, సెక్రటరి యం.నరసింహారావు, అధికారులు, బ్రాంచ్ ఉద్యోగులు, లియాఫీ నాయకులు అరవింద్‌కుమార్, ఏ.గోపాలరాజు, పి.సత్యనారాయణ, కే.రాజేశ్వరి సాయి, ఒ.కృష్ణార్జునరావు, జీ.వి.రెడ్డి, వందవాస్ శ్రీనివాసరావు, స్వతంత్ర రెడ్డి, హరిబాబు, వి.నరేందర్‌రెడ్డి, భిక్షమయ్య, ఖలీల్, పి.ఉపేంద్ర, బి.స్వరూప్, వై.గణపతి, సాయిబాబు, కాశీనాథ్, విశ్వనాథ్, కే.వంశీ, ఎం.పాపారావు, ఇతర సభ్యులు సుమారు 70 మంది పాల్గొన్నారు.

## పొదెంపై పూల వర్షం...!

### -గిరిజన సంప్రదాయ అపూర్వ స్వాగతం

### -చర్ల మండలంలో క్రికెట్ పోటీలను ప్రారంభించిన డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య

చర్ల ప్రభాతవార్త:

తమ అభిమాన నేత పొదెంపై గ్రామస్తులు పూల వర్షం కురిపించారు. డప్పు వాయిద్యాలు, గిరిజన సంప్రదాయ నృత్యాలతో అపూర్వ స్వాగతం పలికారు. మహిళలు పెద్ద ఎత్తున మంగళహారతులు ఇచ్చారు. గ్రామంలో అడుగుపెట్టిన తమ ప్రియతమ నేతకు తమ ప్రేమను గుమ్మరించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. చర్ల మండలం సి.కొత్తూరు గ్రామంలో క్రికెట్ ఓటీలను భద్రాచలం మాజీ శాసనసభ్యులు, డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య శనివారం ప్రారంభించారు. గ్రామంలో అడుగుపెట్టిన వీరయ్యకు గ్రామస్తులు అడుగడుగునా నీరాజనం పలికారు. రహదారుల పొడవునా పూల వర్షం ఆయనపై కురిపించారు. డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికి మహిళలు మంగళ హారతులు ఇచ్చారు. ఈ సన్నివేశం పలువురిని ఆకట్టుకుంది. ఎన్నికల అనంతరం తొలిసారి తమ గ్రామంలో అడుగుపెట్టిన వీరయ్యపై పలువురు వీరాభిమానాన్ని చాటారు. ఈ సందర్భంగా జరిగిన క్రికెట్ పోటీల ప్రారంభోత్సవ వేడుకల్లో పొదెం వీరయ్య మాట్లాడుతూ.. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులను అభినందించారు. ఇటువంటి క్రీడా పోటీల ద్వారా యువకుల్లో క్రమశిక్షణ పెరుగుతుందని, ప్రతిభ వెలుగులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, నియోజకవర్గ కోఆర్డినేటర్ నల్లపు దుర్గాప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ భాస్కర్ రెడ్డి, చర్ల జడ్పీటీసీ ఇర్స శాంత, మండల పరిషత్ ఉపాధ్యక్షులు, ఎంపీటీలు, సర్పంచ్‌లు, చర్ల పిఎసిఎస్ అధ్యక్షులు పరుచూరి రవికుమార్, సీనియర్ నాయకులు బండారపు రామకృష్ణ, చీమల మురళి, గుండెపుడి భాస్కరరావు, లాలయ్య, సతీష్ విజయ్ నాయుడు, ఆవుల పుల్లారావు, శ్రీను, రౌతు నరసింహారావు, ఇందుల రమేషన, బుచ్చిబాబు, తాటి రామకృష్ణ, కుమార్ సురేష్, శ్రీను, శివ, కాంగ్రెస్ నాయకులు వాసిరెడ్డి సాంబశివరావు, కోళ్లపూడి వరుణ్, శేషు, వరప్రసాద్, బండి వేణు, సాల్మన్, వానపల్లి శ్రీరామూర్తి, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్‌ల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలి

### -అక్రమ మద్యం, డబ్బు రవాణాను పగడ్బందీగా అరికట్టాలి

### -ఎన్నికల వ్యయ పరిశీలకుడు రాంకుమార్ గోపాల్

భద్రాచలం ప్రభాతవార్త:



ఎంపీ ఎన్నికల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురికాకుండా అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్‌ల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి అక్రమ మద్యం, డబ్బు రవాణాను చాలా పగడ్బందీగా అరికట్టాలని ఎన్నికల వ్యయ పరిశీలకుడు రాంకుమార్ గోపాల్ అన్నారు. శనివారం చర్ల రోడ్‌లోని పోలీస్ అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్, కూనవరం రోడ్డులోని పోలీస్ చెక్ పోస్ట్, కూనవరం రోడ్డులోని



ఎస్ఎస్‌టి చెక్ పోస్ట్, వియ్యం బంజర సెంటర్‌లోని సరిహద్దు చెక్ పోస్ట్‌లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను రిజిస్టర్లను వాహనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెక్ పోస్ట్‌ల వద్ద పనిచేసే సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండి ప్రతి వాహనాన్ని చెక్ చేయాలని, ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా చెక్ పోస్ట్‌ల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి రాష్ట్రంలోకి అక్రమంగా మద్యం, డబ్బు రవాణా, ఇతర బహుమతులను తరలిస్తే అరికట్టాలని అధికారులకు సూచించారు. అలాగే లోక్‌సభ ఎన్నికల తేదీ సమీపిస్తున్నందున పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో ఓటర్లను మభ్య పెట్టడానికి డబ్బు, మద్యం సరఫరా చేసే అవకాశం ఉన్నందున నిఘా బృందాలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అన్ని బృందాలు సమన్వయంతో పనిచేయాలని డబ్బు, మద్యం ప్రలోభాలకు లొంగకుండా ప్రజలను చైతన్య పరచాలని, అదేవిధంగా బ్యాంకు ఖాతాలను డిజిటల్ లావాదేవిలను తనిఖీ చేస్తూ ఉండాలని అన్నారు. ర్యాలీలు, సమావేశాలు జరిగినప్పుడు తప్పనిసరిగా ముందుగా అనుమతి పొందిన వాహనాలను ప్రచారంలో ఉపయోగించాలని, ఎవరైతే అనుమతి తీసుకోకుండా ప్రచార వాహనాలు, సభలు, ర్యాలీలు నిర్వహిస్తే ఈసీ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. అలాగే ఎన్నికల సంఘం నిర్ణయించిన ధర ప్రకారము ఖర్చు నమోదు చేయాలని ఆయన సూచించారు. బరిలో ఉన్న అభ్యర్థులు ప్రచార వాహనాల అనుమతి తీసుకున్నట్లయితే సమయం దాటిన తర్వాత ప్రచారం చేసిన వాహనాలను సీజ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ షేక్ రహమాన్, ఈషా బేగ్, సీఐ సంజీవరావు, ఎఫ్ఎస్‌టి బృందం అధికారి మధు తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గొండిలో పోలీసులు ఫ్లాగ్‌మార్చ్

దుగ్గొండి, మే 4, ప్రభాతవార్త



రాబోయే పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా ప్రజలు సహకరించాలని నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్ అన్నారు.మండల కేంద్రంలో శనివారం పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. గ్రామ పురవీధుల గుండా ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13న పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు.ఈ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా పోలీసులుసహకరించాలన్నారు. దుగ్గొండి సిఐ రాజగోపాల్, టౌన్ సిఐ రమణమూర్తి, నెక్కొండ సిఐ చంద్రమోహన్, ఎస్ఐలు పరమేష్, రమారావు, అరుణ్‌కుమార్,రఘుపతి, పోలీసులు పాల్గొన్నారు.

## స్వామి వారి సన్నిధిలో చేనేత కమిషనర్



**కాళేశ్వరం, మే 4, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర చేనేత కమిషన్ అలగు వర్షిని పూజలు నిర్విహించారు. వారికి ఆలయ అర్చకులు ముందుగా రాజగోపురం నుండి పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయంలో అభిషేకం అమ్మవారి ఆలయంలో దర్శనం చేసుకున్నారు. అర్చక స్వాములు ముక్తీశ్వర స్వామి వారి శేష వస్త్రములతో ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నాటు సారా తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవు

**-కాటారం ఇన్స్పెక్టర్ టి. నరేందర్**



**మల్హర్‌రావు, మే 4, ప్రభాతవార్త**

మండలంలోని అడ్వాలపల్లి మరియు దుబ్బపేట గ్రామాల సమీపంలోని అటవీ ప్రాంతంలో శనివారం తెల్లవారుజామున కాటారం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నరేందర్ ఆధ్వర్యంలో గుడుంబా తయారీ స్థావరాలపై దాడులు నిర్వహించారు. సంఘటన స్థలంలో 20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని 2600 లీటర్ల పులియబెట్టిన చక్కర ద్రావణాన్ని ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఈ దాడులలో మూడు కేసులు నమోదు చేయడం జరిగిందని, గుడుంబా తయారుచేసి ప్రజల ప్రాణాలకు హాని కలగజేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడులలో కానిస్టేబుల్ వెంకటరాజు, కోటేశ్వర్, రామకృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగ రక్షణ దీక్షలో దండు రమేష్



**మల్హర్‌రావు, మే 4, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం జిల్లా చైర్మన్ దండు రమేష్ శనివారం హైదరాబాద్ గాంధీభవన్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ దళిత విభాగం రాష్ట్ర చైర్మన్ మరియు తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్ కు పూలమాల వేసి రక్షణ దీక్షను ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా దండు రమేష్ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మరియు రాజ్యాంగంలో పొందుపరిచిన బడుగు, బలహీన వర్గాల రిజర్వేషన్లను రక్షించుకోవలసిన బాధ్యత దళిత జాతిపై ఉందని అన్నారు. రాజ్యాంగం మార్పు, రిజర్వేషన్లు తొలగింపు అంశం తీవ్ర

## నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైన ఆర్టీసీ కార్మికులు



**మధిరరూరల్, మే 4, ప్రభాతవార్త:**

రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 2013 వేతన సవరణలో 50శాతం బాండ్ డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ టీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు శనివారం నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విభజించి, పాలించు అన్నట్లు కాకుండా డ్రైవర్, కండక్టర్లతోపాటు అన్ని కేటగిరీల వారికి ఒకేసారి నెలవారీ వేతనాలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎం.రామచంద్రరావు, ఏ.అరుణకుమారి, నాగూల్‌మీరా, డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

## వెంకటరెడ్డి దంపతులను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**మధిరరూరల్, మే 4, ప్రభాతవార్త:**

పదోతరగతిలో 10జీపీఏ మార్కులు సాధించిన షాలేము కల్యాణి కుమార్తె షాలేము ఆశ్చర్యలేఖనకు భరత్ విద్యాసంస్థల డైరెక్టర్ శీలం వెంకటరెడ్డి, కరస్పాండెంట్ శీలం విద్యాలతలు శుక్రవారం సన్మానించారు. అత్యుత్తమ విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి దంపతులను జిల్లా కాంగ్రెస్ నాయకులు మొండితోక సుధాకర్, చెరుకూరి నాగార్జున్‌లు సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మోదుగు బాబు, గద్దల రాకేష్ పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**మధిరరూరల్, మే 4, ప్రభాతవార్త:**

విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా వినియోగదారులు జాగ్రత్తలు తీసుకోవాలని మధిర సబ్‌డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఎం.అనురాధ సూచించారు. విద్యుత్ భద్రతా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముద్రించిన పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలు సంభవించకుండా విద్యుత్‌శాఖ సిబ్బంది, వినియోగదారులు కనీస ప్రమాద నివారణ జాగ్రత్తలు తప్పక పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మధిర టౌన్, మధిరరూరల్, ఎర్రుపాలెం, మామునూరు సెక్షన్ల ఏఈలు అనిల్‌కుమార్, నాగేశ్వరరావు, అనూష, శ్రీనివాసరావు, సబ్‌ఇంజనీర్లు లావణ్య, ప్రవీణ్, చీనా, శ్రీధర్ పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## ఆళ్లపాడులో అస్తవ్యస్తంగా డ్రైనేజీ



**బోనకల్, మే 04 ప్రభాతవార్త**

మండలంలోని ఆళ్లపాడులో డ్రైనేజీ వ్యవస్థ అస్థవ్యస్థంగా ఉంది. సైడుకాల్వలో చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తుంది. చెత్త సేకరణ కూడా చేపట్టడం లేదు. హరిత హారంలో నాటిన మొక్కలకు కనీసం నీళ్ల కూడా పట్టడం లేదు. గ్రామంలో నీటిసమస్య ఉన్నా పట్టించుకునే నాధుడే లేడని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని చెరువు బోరు రిపేరుకు వచ్చినా దాన్ని మరమ్మతులు చేయించే పరిస్థితి లేదు. గ్రామంలో నీటి కోసం మహిళలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. అధికారులు గ్రామంలో పర్యటించి సైడ్ కాల్వలో పూడి తీయించాలని, నీటి ఎద్దడి ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, లేకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు అంటున్నారు.

## సుధాకర్‌రెడ్డికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**మధిరరూరల్, మే 4, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని వంగవీడు గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు త్యాగం సుధాకర్‌రెడ్డి శనివారం మృతిచెందారు. మండల కాంగ్రెస్ నాయకులు సుధాకర్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అయిలూరి సత్యనారాయణరెడ్డి, కర్నాటి రామారావు, దుంపా వెంకటేశ్వర్‌రెడ్డి, దారా బాలరాజు, అద్దంకి రవికుమార్, ఓబుల కృష్ణారెడ్డి, ఓబుల లక్ష్మారెడ్డి, దర్శి కిరణ్, కృష్ణ, భూక్యా రాంబాబు, సిద్ధిపోగు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**పెద్దవూర, మే 4 ప్రభాతవార్త**

పెద్దవూర మండల కేంద్రానికి చెందిన కిలారి చెన్నకేశవులుకు గత రెండు సంవత్సరాల క్రితం పెరలాసిస్ రావడం జరిగింది. మందుల వాడకం వల్ల కొద్దికొద్దిగా నయం అవ్వడం జరిగింది. మళ్లీ 10రోజుల క్రితం అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఆసుపత్రికి వెళ్లగా చిన్న మెదడులో రక్తం గడ్డ కట్టింది సర్జరికి రూ.10లక్షల దాక ఖర్చు అవుతుందని వైద్యులు తెలియజేయడంతో కార్ డ్రైవింగ్ చేసుకుంటూ జీవనం కొనసాగించే చెన్నకేశవులు గత 2 సంవత్సరాలుగా కుటుంబ పరిస్థితులు బాలేక ఇబ్బంది పడుతున్నారు. మళ్లీ ఇప్పుడు మళ్లీ 10లక్షల దాక అవుతుండటంతో మన హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ సహాయం కోరడం జరిగింది. వారికి హైదరాబాద్‌లోని రీహబ్లీటేషన్ సెంటర్ వెళ్లి రూ.10వేల సహాయం అందించడం జరిగింది.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# గాలి బీభత్సం - కూలిన రేకుల షెడ్లు





## - నేలరాలిన చెట్లు - విద్యుత్ వైర్లు

*చంద్రుగొండ, మే 4 - ప్రభాతవార్త:*

చంద్రుగొండ మండలంలో శనివారం గాలి దుమారానికి మండల ప్రజలు అతలాకుతలం అయ్యారు. ఈదురు గాలులతో పాటు వడగండ్లు పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడానడరు. మండల కేంద్రంలోని అయ్యన్నపాలెం గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన పిడమర్తి ఇస్సాక్కు చెందిన రేకుల షెడ్డు గాలి దుమారానికి సుమారు 100 మీటర్ల దూరంలో ఎగిరిపడింది. కుటుంబ సభ్యులు ప్రాణాలతో బయటపడానడరు. కట్టుబట్టలతో కుటుంబ సభ్యులురోడ్డున పడ్డారు. రూ.50 వేలు ఆస్టినష్టం వాటిల్లింది. ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని దళిత కుటుంబసభ్యులు ప్రాదేయపడుతున్నారు. నరుకుల్లా అశోక్కు చెందిన షెడ్డు కూలిపోవడంతో ఇంటికి అమర్చిన సోలార్ ప్లేట్లు ఎగిరిపోయాయని, సుమారు లక్షల్లో నష్టం వాటిల్లిందని తెలిపారు. అదే విధంగా మండలంలోని పలువురి మామిడి తోటలు ఆశలు నిరాశ చేస్తే చెట్లకు ఉన్న మామిడి కాయలన్నీ నేలరాలి వారికి తీవ్ర నష్టం మిగిల్చింది. మరికొందరు రైతులు వరి ధాననయం కోసం ఆరబోసిన ధాన్యం తడిసి ముద్ద అయింది. రేపల్లెవాడ గ్రామంలో చెట్లు విరిగిపడటంతో విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. అకాల వర్షానికి మండలంలోని గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు, వైర్లు, చెట్లు విరిగిపోయాయి. దీంతో విద్యుత్ అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేయించి మండలానికి విద్యుత్ సరఫరా అందజేశారు.

# మండలంలో భారీ వర్షం - విరిగిపడిన చెట్లు







*లక్ష్మీదేవిపల్లి/సుజాతనగర్, - ప్రభాతవార్త:*

వర్షం, గాలిదుమారానికి మండలాల్లో బీభత్సం సృష్టించింది. లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండలాల్లో శనివారం కురిసిన వర్షం కారణంగా ఇంటి పైకప్పు రేకులు లేచిపోయాయి. లక్ష్మీదేవిపల్లి మండలం అశోక్నగర్ పంచాయతీలో ఒక ఇంటి పైకప్పు రేకులు లేచిపోవడంతో పాత గోడలు కూలిపోయాయి. మండలంలోని మామిడి రైతులు ఇబ్బందులు పడ్డారు. సుజాతనగర్ మండలం గరీబ్పేట పంచాయతీ లక్ష్మీపురం తండా గ్రామంలో నివాసం ఉంటున్న బానోత్ శారద అనే మహిళ రేకుల ఇల్లు కూలిపోయింది. భారీ ఈదురు గాలులకు రేకులు లేచిపోవడంతో ఇంట్లో ఉన్న సామాగ్రి ధ్వంసం అయింది. ఒక్కసారిగా శబ్దం రావడంతో తన కుమారుడితో కలిసి ఆమె బయటికి పరుగులు తీశారు. ఏం జరుగుతుందో ఏమో కూడా తెలియని అయోమయంలో పడ్డారు. తీరా తేరుకొని చూసే సరికి జరగాల్సిన నష్టం జరిగింది. సదరు బాధిత మహిళ బోరున విలపించాడు. పంచాయతీ కార్యదర్శి విజయ్ ఫోన్లో వివరాలు సేకరించి వారికి ధైర్యం చెప్పారు. పునరావాసం కల్పించారు. ఆదివారం ఉదయం పంచనామా చేసి న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. అదే విధంగా రైతులు కల్లాల్లో ఆరబోసిన ధాన్యం తడిసిపోవడంతో లబోదిబోమన్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుక ోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## సకాలంలో ఏకరూపదుస్తులను అందించాలి: కలెక్టర్ ప్రియాంక ఆల

*కొత్తగూడెం కలెక్టరేట్, మే4 - ప్రభాతవార్త:*

పాఠశాలల ప్రారంభం నాటికే విద్యార్థులకు ఏకరూపదస్తులను అందించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అధికారులకు సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశమందిరంలో అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతు దర్జి పనిలో నైపుణ్యం, అనుభవమున్న స్వయం సహాయ బృందాలకు పాఠశాల విద్యార్థుల ఏకరూపదుస్తుల కుట్టుపనిని అప్పగించాలన్నారు. విద్యార్థి శారీరక కొలతలకు సరిపోయేలా యూనిఫాంలను అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ విద్యాచందన, జడ్పీ సీఈవో ప్రసూనరాణి, డీఈఓ వెంకటేశ్వరచారి, డీపీవో చంద్రమౌళి, మైనార్టీ సంక్షేమాధికారి సంజీవరావు, ఈడీఎస్సీ కార్పొరేషన్ అనసూర్య, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి సులోచనరాణి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ సరళి పరిశీలనకు మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ



*కొత్తగూడెం కలెక్టరేట్, మే4 - ప్రభాతవార్త:*

పోలింగ్ స్టేషన్లలలో పోలింగ్ సరళిని సునిశితంగా పరిశీలన చేసే మైక్రో అబ్జర్వర్లను శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం జిల్లా కలెక్టరేట్లోని ఐడీఓసీ సమావేశమందిరంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఎల్ఐసీ, బ్యాంకింగ్,సింగరేణి, హెవీ వాటర్ బోర్డు సంస్థలకు చెందిన 200వంది ఉద్యోగులకు మైక్రో అబ్జర్వర్స్గా నిర్వహించాల్సిన విధులపై మైక్రో అబ్జర్వర్స్ నోడల్ అధికారి ఎల్డీఎం రామిరెడ్డి, డీఎల్ఎంటీ పూసపాటి సాయికృష్ణ, కిరణ్కుమార్లు అవగాహన కల్పించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచి ఓటింగ్ పూర్తి అయ్యేవరకు పోలింగ్ సరళిని వీరు పరిశీలిస్తారు.

## పీవీకేలో ఈద్ మిలాప్




*రుద్రంపూర్, మే 4 - ప్రభాతవార్త:*

సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకేలో ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని ముస్లీం కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహించారు. గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, వక్తలు అబ్దుల్ బాసిత్, జహంగీర్లు పాల్గొని ఈద్ మిలాప్ ప్రాముఖ్యతను వివరించారు. సమాజంలో మనం నడవడిక గురించి వివరిస్తూ ఇలా కార్యక్రమాలు చేయడం వల్ల సోదర భావం పెరిగి సుఖ సంతోషాలతో జీవించడానికి తోడ్పడతాయని అన్నారు. అన్ని ఆధ్యాత్మిక గ్రంథాలు ఒకటే సూక్తిని వివరిస్తాయని, సమయం సందర్భాన్ని బట్టి మనం అర్థం చేసుకోవడంలో తప్ప అన్ని గ్రంథాలు ఒకే రకమైన అర్థాన్ని కలిగి మానవాళికి సుఖమైన జీవితాన్ని గడపటానికి ఎంతగానో తోడ్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్రావు, వీరస్వామి, గట్టయ్య, హుమాయిన్, ఆసిన్, షకీల్, ఉమర్ ఫరూక్, మున్వర్, ఎండీ ఆసిఫ్, అజ్మతుల్లా, ఖాజా, నయీం, ఉమర్ ఫారూక్ పాల్గొన్నారు.

## సీఎంకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే కూనంనేని



*కొత్తగూడెం, మే 4 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెంలో జరిగిన బహిరంగ సభకు విచ్చేశారు. ఈ సందర్భంగా హెలీప్యాడ్ వద్ద జిల్లాకు చేరుకున్న సీఎంకు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఎదురేగి పుష్పగుచ్ఛాన్ని అందించి ఘన స్వాగతం పలికారు. ఆయనతో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు ఉన్నారు.

## సీఎం సభకు తరలిన ఐఎన్టీయూసీ నాయకులు



*రుద్రంపూర్, మే 4 - ప్రభాతవార్త:*

సీఎం రేవంత్రెడ్డి బహిరంగ సభ శనివారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగింది. ఈ సభకు ఐఎన్టీయూసీ నాయకులు బయల్దేరి వెళ్లారు. రామసహాయం రఘురామరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని నినదించారు. ఈ కార్యక్రరమంలో ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, ఐఎన్టీయూసీ నాయకులు, ఉదోనయగులు, డీఎల్ఆర్ కార్మికులు భారీగా తరలి వచ్చారు.

## వడగళ్ల వాన.. ఈదురు గాలులతో నష్టపోయిన ఆదివాసీలు



**పాల్వంచ రూరల్, మే 4 - ప్రభాతవార్త:**

వడగళ్ల వాన, ఈదురు గాలుల వల్ల ఆదివాసీలు నష్టపోయారని, వారిని ఆదుకోవాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ అనుబంధం ఇఫ్టూ జిల్లా నాయకుడు నిమ్మల రాంబాబు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సాయంత్రం కురిసిన వర్షంతో సీతారాంపురం గ్రామాన్ని సందర్శించి ఆదివాసీ పేలను కలిసి వారికి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు.



చాలామంది ఆదివాసీలు పూర్తిగా నిరాశ్రయులయ్యారని అన్నారు. ఆదివాసీ పెద్దలు ఆరుగాలం కష్టపడి ఇంట్లో దాచుకున్న ఆహార ధాన్యాలు, నిత్యావసర వస్తువులు తడిసి పాడైపోయానని, ప్రభుత్వం వారిని ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రరమంలో నీలం భాస్కర్, మడివి దేవా, ముచ్కి గంగ, అంజలి, సునీల్, భద్ర, ఇడమమ్మ, దేవి, సుక్కమ్మ, భారతి, నరేష్, ఉమేష్‌లు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు

**మహబూబాబాద్,మే4,ప్రభాతవార్త**




మానుకోట పట్టణ పోలీస్ స్టేషన్ వారి ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసి బస్టాండ్‌లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు టౌన్ సిఐ పెండ్యాల దేవెందర్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం డిపో మేనేజర్‌తో కలసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవిలో ఎండలు మండుతుండడంతో ప్రజల దాహర్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రయాణికులు, ఆర్టీసి సిబ్బంది చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉపేందర్, పోలీస్, ఆర్టీసి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా విద్యుత్ భద్రతా వారోత్సవాలు



**కురవి,మే4,ప్రభాతవార్త**

మండలకేంద్రంలో శనివారం విద్యుత్ భద్రతా వారోత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన డిఈ విజయ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యుత్ ప్రమాధాలు జరుగకుండా ఎప్పటికప్పుడు విద్యుత్‌తో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. అదేవిధంగా విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని వృదాచేయరాదని ప్రజలకు అవగాహన కల్పించారు. మండల విద్యుత్‌శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శిగా ప్రశాంత్‌నాయక్



**పాల్వంచ, మే 4 - ప్రభాతవార్త:**

బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ స్వగృహంలో శనివారం గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షుడు బోడా సురేందర్ నాయక్ పాల్వంచ పట్టణానికి చెందిన ప్రశాంత్‌నాయక్‌ను గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శిగా నియమిస్తున్నట్లు నియామక పత్రాన్ని అందించారు. జిల్లా గిరిజన మోర్చ కార్యదర్శిగా రెండోసారి నియమితులైన ప్రశాంత్ నాయక్‌ను బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు బోడా సురేందర్ నాయక్‌లు సన్మానించారు. తనపై నమ్మకంతో రెండోసారి కూడా బాధ్యతలు అప్పగించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కారర్యక్రమంలో పొనిశెట్టి వెంకటేశ్వర్లు, బైరి నర్మలాదేవి, నందిగం వెంకటరమణ, రాధ, వెంకటమ్మ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో మైసూర్‌పులి టిప్పు సుల్తాన్ పుస్తకావిష్కరణ



**పాల్వంచ రూరల్, మే 4 - ప్రభాతవార్త:**

నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్‌జేకే అహ్మద్ ఆధ్వర్యంలో మైసూర్ పులి టిప్పు సుల్తాన్ పుస్తకాన్ని ఆవిస్కరించారు. శనివారం టిప్పు సుల్తాన్ 225వ వర్ధంతి సందర్భంగా ప్రముఖ చరిత్రకారుడు సయ్యద్ నశీర్ అహ్మద్ రచించిన టైగర్ ఆఫన మైసూర్ టిప్పు సుల్తాన్ పుస్తకాన్ని పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు ఆవిష్కరించారు. నేతాజీ యువజన సంఘం సేవలను అభినందించారు. మహనీయుల జీవిత చరిత్రలను పుస్తక ఆవిష్కరణల రూపంలో ప్రజలలో తీసుకొచ్చి వారి ధైర్య సాహసాలు స్మరింపజేయడం గొప్ప విసయం అని అన్నారు. ఉత్తర భారతాన్ని హస్తాగతం చేసుకున్న ఈస్ట్ ఇండియా కంపెనీ పాలకులు, దక్షిణ భారతాన్ని ఆక్రమించుకోవడానికి కుట్రలు, కుయుక్తులు పన్నుతున్న సందర్భంగా సామ్రాజ్యవాద శక్తుల రాజ్య విస్తరణ కాంక్షను బహిర్గతం చేస్తూ స్వదేశీయులను ఏకం కమ్మని పిలుపునిచ్చిన దార్శనీకుడు టిప్పు సుల్తాన్ అన్నారు. ఈకార్యక్రమంలో రషీద్, ఎండీ మంజూర్, సయ్యద్ అక్బర్, జిల్లేపల్లి స్టాలిన్, భద్రం, సాంబయ్య, కొమర్రాజు విజయ్, ఓలపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల సేవా దృక్పథం

### -ట్రాఫిక్ పోలీసులకు చల్లని పానియాలు అందజేత



**మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మే4,ప్రభాతవార్త**

ప్రజల రక్షణ కోసం మండుటెండలో విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు నలుగురు చిన్నారులు చల్లని పానియాలు అందజేసి ఆదర్శం గా నిలిచారు. చిన్నారులు వీరంటి భవజ్ఞ, వీరంటి రిషి, జిన్నారెడ్డి ప్రశంస, జిన్నారెడ్డి అద్వైతలు తమ తల్లిదండ్రులు ఖర్చుల కోసం ఇచ్చిన డబ్బులను కిడ్డిబ్యాంకులో దాచుకొని శనివారం ఆ డబ్బులతో ఎర్రని ఎండలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు వాటర్‌బాటిల్స్, ఓఆర్ఎస్, మజ్జిక ప్యాకెట్లు అందజేశారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చండ్రుగొండ**

## రైతు కుటుంబానికి జేసీ పరామర్శ



**ములకలపల్లి, మే 4 ప్రభాతవార్త :**

పిడుగుపాటుకు గురై మృతిచెందిన రైతు కుటుంబాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, జిల్లా వ్యవసాయశాఖాధికారి బాబూరావులు శనివారం పరామర్శించారు. మండల పరిధిలోని ఒడ్డురామవరం గ్రామానికి చెందిన బోడా శివరామ్ గ్రామంలో వరికల్లం వద్ద కాపలా ఉండగా శుక్రవారం ఉరుములు మెరుపులతో కూడిన పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మరో వ్యక్తి గుగులోత్ శ్రీను గాయాలపాలై చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ప్రియాంక అల బాధిత కుటుంబాలను పరామర్శించాలని జిల్లా అధికారులను ఆదేశించడంతో జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి రైతుల నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. వరికల్లం వద్ద జరిగిన పిడుగుపాటు ప్రమాదం బాధాకరమని, ప్రభుత్వం ఈ విషయంలో రైతులకు అందాల్సిన పథకాలు అన్ని వర్తింపచేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మృతుడు శివరాం కుటుంబాన్ని ప్రభు త్వం ఆదుకుంటుందన్నారు. రైతు పట్టాదారు పాస్‌పుస్తకాలు పరిశీలించిన అధికారులు వీలైనంత త్వరగా రైతుబీమా వచ్చేలా చర్యలు తీసుకుం టామని కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆపరేటివ్ అధికారి సయ్యద్ కుర్షిద్, ఎండి.మర్ఫీద్, మండల వ్యవ సాయ అధికారిణి కరుణామయి, వ్యవసాయ విస్తరణాధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షునిగా పుష్పాల

**ములకలపల్లి, మే 4 ప్రభాతవార్త :**



ములకలపల్లి గ్రామశాఖ బీఆర్ఎస్ అధ్యక్షునిగా పుష్పాల హనుమంతరావును నియమించినట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ గ్రామశాఖ సమావేశంలో ఈ నియామకం చేసినట్లు తెలిపారు. గతంలో ఇక్కడ బిక్కుమళ్ల సుధాకర్ అధ్యక్షునిగా ఉన్నారని, ఆయన పార్టీకి రాజీనామా చేయడంతో అధిష్టానం సూచన మేరకు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని మోరంపూడి తెలిపారు. తనపై పార్టీ నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను నెరవేర్చుతానని పుష్పాల హనుమంతరావు అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. మండలవ్యాప్తంగా హనుమంతరావుకు అభినందనల వెల్లువ మొదలైంది.

## పిడుగు పడి వ్యక్తి మృతి

**బయ్యారం,మే4,ప్రభాతవార్త**



మండలంలోని వెంకట్రాం పురం శివారు లక్ష్మిపురం గ్రామంలో శనివారం సాయంత్రం వీచిన గాలి దుమారానికి పిడుగు పడి సుమంత్(28) అక్కడికక్కడే మృతిచెందాడు. దీంతో మృతుడి కుటుంబం, గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

# మానుకోటలో ఎవరిది పాగా ..!?

**-కారు జోరా ..?**
**-కాంగ్రెస్ హోరా ..?**
**-కమల వికాసమా ..?**
**-9 రోజులే ఎన్నికల గడువు**
**-ఆసక్తిగా మానుకోట రాజకీయాలు**

భద్రాచలం, ప్రభాతవార్త :

మానుకోట గులాబీ కంచుకోట. ఇది ఒకప్పటి నినాదం. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఈ నినాదం గాలిలో కలిసింది. బీఆర్ఎస్‌కు బీటలు పడ్డాయి. ఈ పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు కూడా కాంగ్రెస్ ఖాతాలో చేరాయి. కాంగ్రెస్ హోరుతో కారుకు బ్రేకులు పడ్డాయి. కోలుకోలేని దెబ్బ తగిలింది. ఈ లోగానే పార్లమెంట్ ఎన్నికలు వచ్చి పడ్డాయి. కక్కలేక, మింగలేక బీఆర్ఎస్ పరిస్థితి దాపురించింది. ఇదిలా ఉంటే అసెంబ్లీ హోరే మళ్ళీ పునరావృతం అవుతుందన్న గంపెడాశతో కాంగ్రెస్ ఉంది. బీజేపీ సైతం ఈ ఎన్నికల బరిలో దిగడంతో ఇక్కడ త్రిముఖ పోటీ నెలకొంది. ముగ్గురు కూడా గత ఎంపీలే కావడంతో పోటీ రసవత్తరంగా మారింది. మరో 9 రోజులే ఎన్నికల గడువు మిగలడంతో ఓటరు నాడి అంతుచిక్కని విధంగా మారింది. మానుకోట రాజకీయాలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

**-మానుకోటలో పోటీ రసవత్తరం**

మహబూబాబాద్ ఎస్టీ రిజర్వ్డ్ పార్లమెంట్ ఎన్నికల్లో త్రిముఖ పోటీ నెలకొంది. కాంగ్రెస్ నుంచి పోరిక బలరాంనాయక్, బీఆర్ఎస్ నుంచి మాలోత్ కవిత, బీజేపీ నుంచి అజ్మీరా సీతారాంనాయక్ బరిలో నిలిచారు. ఈ ముగ్గురు కూడా ఇదే నియోజకవర్గంలో ఒక సారి ఎంపీగా పనిచేసిన వారే. దీంతో ఇక్కడ ఎవరు గెలిచినా రెండవ సారి ఎంపీగా పనిచేసిన వారు అవుతారు. వీరి మధ్యనే ఈ పార్లమెంట్ఎన్నికల్లో త్రిముఖ పోటీ నెలకొంది. తెలంగాణ రాష్ట్రంలో 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఇది ఎస్టీ పార్లమెంట్ నియోజకవర్గంగా ఉంది. ఖమ్మం జిల్లాలో కొంతభాగం, వరంగల్ జిల్లాలో కొంత భాగం. ఈ పార్లమెంట్ నియోజకవర్గం ఉంది. విభజనకు ముందు ఇల్లందు ఖమ్మం లోక్‌సభలో, భద్రాచలం, పినపాక, భద్రాచలం పార్లమెంట్ నియోజకవర్గంలో ఉంది. కానీ అనంతరం ఈ 3 అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా 4 అసెంబ్లీ నియోజకవర్గాలతో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంగా ఉంది. ఈ 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒక్కటి తప్పా (నర్సంపేట) అన్ని ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గాలే కావడం గమనార్హం. నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గం మాత్రమే జనరల్‌గా ఉంది.

మహబూబాబాద్ పార్లమెంట్ 2024 ఎన్నికల బరిలో కాంగ్రెస్ తరుపున బలరాంనాయక్ ఉన్నారు. 15వ లోక్‌సభ ఎంపీగా బలరాంనాయక్ గెలిచారు. 2009 నుంచి 14 వరకు ఎంపీగా పనిచేశారు. ఈ ఎన్నికల్లో బలరాంనాయక్ 3,94,447 ఓట్లు సాధించగా, మహాకూటమి తరుపున సీపీఐ అభ్యర్థి కుంజా శ్రీను 3,25,490 ఓట్లు పొందారు. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి డీ.టీ.నాయక్ 1,45,299 ఓట్లు సాధించారు. 2009 పార్లమెంట్ ఎన్నికల్లో బలరాంనాయక్ 68,957 ఓట్ల మెజార్టీ సాధించారు. బలరాంనాయక్‌ది ములుగు జిల్లా మదనపల్లి గ్రామం.





ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి బీఏ చదివారు. 2009లో రాజకీయాల్లోకి రాకముందు పోలీసు కానిస్టేబుల్‌గా పనిచేశారు. 2009 మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీగా పోటీ చేసి గెలుపొంది అనంతరం కేంద్ర మంత్రి వర్గంలో చోటు దక్కించుకున్నారు. గత 2 ఎన్నికల్లో బలరాంనాయక్ పోటీ చేసినప్పటికి ఓటమి పాలయ్యారు. ఈ సారి బలరాంనాయక్ ఆత్మవిశ్వాసంతో బరిలో నిలుస్తున్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో డోర్నకల్, మహబూబాబాద్, నర్సంపేట, ములుగు, పినపాక, ఇల్లందు, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా, ఈ అన్ని నియోజకవర్గాల్లో కూడా కాంగ్రెస్ ఎమ్మెల్యేలే గెలుపొందారు. దీంతో ఈ సారి బలరాంనాయక్ గెలుపు నల్లేరుపై నడకలాగా సాగుతుందన్న ప్రచారం జరుగుతోంది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ పార్లమెంట్ ఎన్నికల బాధ్యతలు చూస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా మంత్రి సమావేశాలు జరిపారు. బలరాంనాయక్ కూడా ముందు నుంచి ప్రచారం సాగిస్తున్నారు.

ప్రస్తుత సిట్టింగ్ ఎంపీగా మాలోత్ కవిత పనిచేస్తున్నారు. ఈ సారి బీఆర్ఎస్ అధిష్టానం మరోమారు కవితకే అవకాశం ఇచ్చింది. దీంతో ఆమె ఎన్నికల బరిలో నిలిచారు. కవిత మాజీ మంత్రి రెడ్యానాయక్ కూతురు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ గ్రామం స్వస్థలం. కాంగ్రెస్ తరుపున ఎన్నికల బరిలో నిలిచి 2009 -2014 మహబూబాబాద్ ఎమ్మెల్యేగా కవిత పనిచేశారు. అజ్మీరా చందులాల్‌పై ఆ ఎన్నికల్లో కవిత విజయం సాధించారు. కవితకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. 2014లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన కవిత అనంతరం తండ్రి రెడ్యానాయక్‌తో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాంనాయక్‌పై కవిత 1,46,664 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2022 నుంచి మహబూబాబాద్ జిల్లా టీఆర్ఎస్ అధ్యక్షురాలిగా పనిచేస్తున్నారు. ఈ సారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తారని ప్రచారం జరిగినప్పటికి బీఆర్ఎస్ అధిష్టానం కవితకు టిక్కెట్ ఇవ్వలేదు. దీంతో ఆమె ఎంపీగానే పోటీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని అసెంబ్లీ సెగ్మెంట్‌లో కాంగ్రెస్ పరం కావడంతో కవిత గెలుపు ఈ సారి ప్రశ్నార్థకంగా మారిందన్న టాక్ నడుస్తోంది. ప్రచారంలో కూడా కవిత వెనుకంజలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఓట్ల రూపంలో తనకు అనుకూలంగా ఉంటుందని ఆమె గెలుపుపై ఆత్మవిశ్వాసం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

ప్రొఫెసర్ అజ్మీరా సీతారాంనాయక్‌ది వరంగల్ జిల్లా. మల్లెపల్లి గ్రామం. ఒక కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు. కాకతీయ యూనివర్సిటీ విశ్వవిద్యాలయంలో అకాడమిక్ సెక్షన్‌లో విధులు నిర్వహించారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఆయన ప్రత్యేక పాత్ర పోషించారు. 2014లో బీఆర్ఎస్ తరుపున బరిలో నిలిచిన సీతారాంనాయక్ మహబూబాబాద్ ఎంపీగా గెలుపొందారు. 16వ పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్‌పై 34,992 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఇటీవల వరకు ఆయన బీఆర్ఎస్‌లోనే కొనసాగినప్పటికి పార్టీలో సముచిత స్థానం లభించలేదని, తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఆ పార్టీ తరుపున ఎంపీ టిక్కెట్‌ను రెండవ సారి కూడా ఆశించినప్పటికి అది సాధ్యం కాలేదు. దీంతో ఆయన బీజేపీ తీర్థం పుచ్చుకుని ఆ పార్టీ తరుపున ఎంపీ బరిలో నిలిచారు. బీజేపీ పథకాలే తనను గెలిపిస్తాయని, మోడీ ఆశీస్సులు మెండుగా ఉన్నాయని ఆయన ఆత్మవిశ్వాసంతో ఉన్నారు.

**-ఎవరు గెలిచినా రెండవ సారి ఎంపీనే**

15వ లోక్‌సభలో (2009 -2014) కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్, 16వ లోక్‌సభలో (2014 -2019) బీఆర్ఎస్ అభ్యర్థి సీతారాంనాయక్, 17వ లోక్‌సభలో (2019 -2024) బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత మహబూబాబాద్ ఎంపీగా పనిచేశారు. ఈ సారి ఎన్నికల్లో కూడా వీరి ముగ్గురు మధ్యనే ప్రధాన పోటీ నెలకొంది. ఎవరు గెలిచినా రెండవ సారి పార్లమెంట్ గడప తొక్కనున్నారు. దీంతో ఈ ముగ్గురు కూడా ఈ ఎన్నికను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచారంలో ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ నియోజకవర్గంలో షెడ్యూల్ కులాలు 12.88, షెడ్యూల్ తెగలు 37.74 శాతం ఉన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అధిష్టానం ఈ నియోజకవర్గంపై పూర్తి దృష్టి సారించింది. ఆయా పార్టీల అగ్రనేతలు ఇక్కడ గెలుపును సీరియస్‌గా తీసుకుని ముందుకు సాగుతున్నారు. ముగ్గురు కూడా సీనియర్ నేతలు కావడం ఓటర్లు ఈ సారి ఎవరికి బ్రహ్మరథం పడతారన్నది సస్పెన్స్‌గా మారింది.

**-ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు కూడా కాంగ్రెస్ ఖాతాలోనే ..**

మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో డోర్నకల్, మహబూబాబాద్, నర్సంపేట, ములుగు, పినపాక, ఇల్లందు, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్‌నాయక్ (కాంగ్రెస్), మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.మురళీనాయక్ (కాంగ్రెస్), నర్సంపేట ఎమ్మెల్యే దొంతిమాధవరెడ్డి (కాంగ్రెస్), ములుగు ఎమ్మెల్యే ధనసరి అనసూయ (సీతక్క) (కాంగ్రెస్), పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు (కాంగ్రెస్), ఇల్లందు కోరం కనకయ్య (కాంగ్రెస్), భద్రాచలం డా.తెల్లం వెంకట్రావు (కాంగ్రెస్)లు ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వీరంతా కాంగ్రెస్ ఎమ్మెల్యేలే కావడం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థికి కలిసి వచ్చే అంశంగా మారింది. కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్‌కు ఈ ఎమ్మెల్యేల నుంచి సపోర్ట్ లభిస్తోందని, బలరాంనాయక్‌కు గెలుపు తథ్యమన్న ప్రచారం హోరెత్తుతోంది. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత ఎదురీదుతున్నట్లు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అయితే చివరికి ఫలితాలు ఎలా ఉంటాయో వేచి చూడాల్సిందే.

**-మరో 9 రోజులే ఎన్నికల గడువు**

ఏప్రిల్ 13న సాధారణ పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి. మరో 9 రోజులే మిగిలి ఉండడంతో మానుకోట రాజకీయాలు రసకందాయంలో పడ్డాయి. ఇప్పటికే వివిధ పార్టీల తరుపున బరిలో దిగిన అభ్యర్థులు ప్రచారంలో నిమగ్నమయ్యారు. ప్రచార గడువు కూడా మరికొద్ది రోజులే మిగిలి ఉంది. నియోజకవర్గం విశాలంగా ఉండడంతో అన్ని ప్రాంతాలలోఅభ్యర్థులు పర్యటించలేని పరిస్థితి దాపురించింది. ఇప్పటికే కాంగ్రెస్ తరుపున సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ తరుపున మాజీ సీఎం కేసీఆర్, బీజేపీ తరుపున ఆ పార్టీ పెద్దలు ప్రచారంలో పాల్గొన్నారు. ఆయా పార్టీల బూత్‌కమిటీలు పోలింగ్ బూత్‌ల స్లిప్పులు పంచే పనిలో నిమగ్నమయ్యారు. అధికారికంగా కూడా ఓటింగ్ స్లిప్పులను ఓటర్లకు అందజేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో దెబ్బతిన్న బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో కోలుకుంటుందా .. లేదా .. అన్నది ప్రశ్నార్థకరంగానే మిగిలింది. ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత కొన్ని ప్రాంతాలలో ఇంకా పర్యటించనే లేదు. మిగిలిన పార్టీల అభ్యర్థులు పరిస్థితి కూడా కొన్ని కొన్ని ప్రాంతాలలో ఇదే విధంగా ఉంది. ఏదేమైనా ముగ్గురు బలమైన అభ్యర్థులు బరిలో దిగడంతో మానుకోట పార్లమెంట్ ఎన్నికల ఆసక్తికరంగా మారింది. ప్రజలు ఎవరికి పట్టం కడతారో వేచి చూడాల్సిందే.

## ఆరోగ్యవంతమైన జీవితానికి నవ్వు ఎంతో ఉపయోగం

**తెలంగాణ యోగ సంఘం అధ్యక్షులు న్యాయవాది మరికంటి వెంకట్**

ఖమ్మం కల్చరల్, మే 4, ప్రభాతవార్త:

ఆరోగ్యవంతమైన జీవితానికి నవ్వు ఎంతో ఉపయోగపడుతుందని తెలంగాణ యోగ సంఘం అధ్యక్షులు,న్యాయవాది మరికంటి వెంకట్ అన్నారు. ఆదివారం ప్రపంచ నవ్వుల దినోత్సవం సందర్భంగా ప్రపంచ శాంతికై నవ్వుదాం అని పిలుపునిచ్చారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 1995 సంవత్సరంలో మే మొదటి ఆదివారాన్ని నవ్వు దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించింది. దీనికి ప్రధాన కారణము భారతీయుడైన డాక్టర్ మదన్ కటార్య బొంబాయి ఫిజిషియన్ తను శాస్త్రీయ పరిశోధనలు జరిపి డబ్ల్యూహెచ్‌కి సమర్పించిన మొదట వాళ్ళు నవ్వు దినోత్సవాన్ని ప్రకటించడం జరిగింది. తను బెంగుళూరు లాఫ్టర్ యోగ యూనివర్సిటీ ఇంటర్నేషనల్ స్థాపించి నేటి వరకు ప్రపంచ వ్యాప్తంగా సుమారుగా 200క్లబ్బులను స్థాపించి దేశ విదేశాల్లో ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారని వారు తెలిపారు. ఖమ్మంలో ప్రపంచ నవ్వు దినోత్సవం జరుపుకుంటున్నాం ఖమ్మం పట్టణంలోనే కాకుండా అన్ని ప్రాంతాల్లో 10 నుంచి 15 వరకు లాఫ్టర్ క్లబ్బులు నడుస్తున్నాయన్నారు. ఈ ప్రపంచ నవ్వు దినోత్సవం పురస్కరించుకొని స్థానిక పెవిలియన్ గ్రౌండ్‌లో వెంకటన్న, నవ్వు -నవ్వుమా ద్విశతక పద్య మంజరి జీవనానంద యోగ వాచక ముద్రల వైద్య గ్రంథ రాజ పుస్తకం ఆవిష్కరణ కూడా నిర్వహిస్తున్నాం. దీనిని అందరికీ ఉచితంగానే అందిస్తాము మరికంటి వెంకట్ న్యాయవాది అన్నారు.



## వృధాగా పోతున్న మిషన్‌భగీరథ నీళ్ళు..

**-వెంటనే మరమ్మతులు చేపించాలి**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణం వద్ద రోడ్డులోని డబుల్‌బెడ్‌రూం వెళ్ళేదారిలో మిషన్ భగీరథ పైపుల ద్వారా నీళ్ళు లీక్ అయ్యి మెయిన్ రోడ్డులో ఇటీవల శ్రీరామనవమి సందర్భంగా మార్కెట్ యార్డ్ ఎదురుగా ఒక టాప్‌ను బిగించారని, అదేవిధంగా బీఈడీ కళాశాల ముందు ఒక టాప్ వేయడం జరిగిందని ఈ టాపుల ద్వారా మొత్తం రోడ్డంతా వృధాగా నీళ్ళు పోతున్నాయని జగదీష్ కాలనీ 1వ లైన్, రెండవ లైన్ వృధాగా పైపుల ద్వారా త్రాగునీరు వృర్థమవుతున్నారని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వెంటనే మరమ్మత్తులు చేసి త్రాగునీరును పొదుపు చేయాల్సిందిగా కోరారు. ప్రకటన విడుదల చేసిన వారిలో సంఘం జిల్లా నాయకుడు తంబళ్ళ కృష్ణార్జునరావు, బీ.శ్రీహరి, కే.వెంకన్న, జే.రాజా, ఎస్.నరేంద్ర, మనోజ్, వినోద్, రమేష్, బాలు, పండు, చందు, తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్‌ను ఓడించాలి.. కేసీఆర్ డౌన్‌డౌన్





## ఎన్టీఆర్ సాక్షిగా నామకు పరాభవం

ఖమ్మం బ్యూరో, మే4, ప్రభాతవార్త:

బీఆర్ఎస్‌ను ఓడించాలి కేసీఆర్, కేసీఆర్ డౌన్ డౌన్.. బీఆర్ఎస్‌ఒళ్లు మా ఆఫీసుకు రావద్దు... టిడిపిని నాశనం చేసింది కేసీఆర్‌రే...ఏముఖం పెట్టుకొని మా ఆఫీసుకు వచ్చారంటూ టిడిపి కార్యకర్తలు గర్జిస్తూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ఇది ఎక్కడో కాదు జిల్లా కేంద్రమైన ఖమ్మంలో శనివారం ఈ సంఘటన చోటు చేసుకుంది. ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు టిడిపి కార్యాలయానికి వెళ్లి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ తనకు ఓట్లు వేసి గెలిపించాలంటూ ప్రసంగిస్తుండగా ఒక్కసారి టిడిపి కార్యకర్తలు నిరసనగళం ఎత్తి కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.వాసిరెడ్డి భాస్కర్ అనే డిడిపి కార్యకర్త నామ రాకను వ్యతిరేకిస్తూ తన చెప్పుతో తానే కొట్టుకుని నిరసన వ్యక్తం చేశారు.దీంతో సభ రసాబాసాగా మారింది. టిడిపిలో పదవులు పొంది లబ్ది చెందిన వారే మా పార్టీని కేసీఆర్ కాళ్లకాడా తాకట్టు పెట్టారని ధ్వజమెత్తారు. టిడిపిని రాష్ట్రంలో నాశనం చేసింది కేసీఆర్, కేటిఆర్ అంటూ విమర్శించారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చానని సమాజంలోని పేదవర్గాలకు టిడిపి ఎంతో మేలు చేసిందని పేర్కొన్నారు. దీంతో ఒక్కసారిగా రెచ్చిపోయిన కార్యకర్తలు పార్టీని వదిలి కేవలం పదవులు కోసమే పార్టీని ఎందుకు మారారని నిలదీశారు.బీఆర్ఎస్ తెలంగాణలో టిడిపి పతనం కోరుకుంటుందని అలాంటి పార్టీకి ఎందుకు ఓట్లు వేయాలని ప్రశ్నించారు.కేసీఆర్,కేటిఆర్ పదవిలో ఉన్నన్ని రోజులు నియంతలవలే వ్యవహరించి టిడిపిని, టిడిపి కార్యకర్తలు అణిచివేశారని విమర్శించారు.చంద్రాబాబునాయుడుని జైలుకు పంపితే తెలంగాణలో కనీసం నిరసన కూడా చేయడానికి అనుమతించకపోగా నిరసనకారులపై లాఠీ చార్జి చేసి జైళ్లకు పంపారని ధ్వజమెత్తారు.ఎట్టి పరిస్థితుల్లో బీఆర్ఎస్‌కు ఓట్లు వేసేది లేదని తెల్చిచెప్పారు.చంద్రబాబునాయుడు ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తెలంగాణకు ఎంతో అభివృద్ధి చేసి, ఐటి రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబునాయుడుదేనన్నారు. టిడిపి పేదలు, బడుగులు,బలహీన వర్గాల పార్టీ అని బిఆర్ఎస్ దొరలపార్టీ అని విమర్శించారు.ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తామని తెల్చిచెప్పారు.టిడిపి ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వాసిరెడ్డి రామనాథం జోక్యం చేసుకొని కార్యకర్తలను శాంతింపచేశారు.తదనంతరం కొదిసేపు నామనాగేశ్వరరావు ప్రసంగించి బీఆర్ఎస్‌కు ఓట్లు వేయాలని కోరారు.ఈ సందర్భంగా ఎన్‌టిఆర్‌కు భారతరత్న ఇవ్వాలని కోరుతూ కార్యాలయంలో ఉన్న సంతకాల పుస్తకంపై సంతకం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, టిడిపి నాయకులు కొండబాల కరుణాకర్, రంజిత్ చౌదరి, తాళ్లూరి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్



## నగరంలో హోమ్ ఓటింగ్ ప్రక్రియ తనిఖీ

### - అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆదర్శ్‌సురభి

కార్పొరేషన్, మే4, ప్రభాతవార్త:

ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్‌సురభి ఖమ్మంలోని ముస్తాఫానగర్‌లో పర్యటించి అక్కడ నిర్వహించబడుతున్న హోమ్ ఓటింగ్ ప్రక్రియను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ 85సంవత్సరాలు పైబడిన వారు దివ్యాంగులు ఎవరైతే ఉన్నారో వారి యొక్క ఓటు హక్కు వినియోగానికి పోలింగ్ కేంద్రానికి రాలేకపోతున్నారో అట్టి వారిని వారి ఇంటి వద్దకే వచ్చి ఓటు హక్కును కల్పిస్తున్నారని చెప్పారు. మొబైల్ పోలింగ్ కేంద్రం ద్వారా పోస్టల్ బ్యాలెట్ పద్ధతి హోం ఓటింగ్ చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. అంతే పోలీస్ కాలనీలో ఖమ్మం నగరపాలక సంస్థలో ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసినటువంటి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కేంద్రాలను కూడా సందర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కమీషనర్‌తో పాటు ట్రైనింగ్ కలెక్టర్ పాల్గొనడం జరిగింది.



## అచ్యుతాపురం గ్రామంలో ఫీవర్ సర్వే

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి ఆధ్వర్యంలో అసంటూమ్యాటిక్ (లక్షణాలు లేకుండా మలేరియా వ్యాధి ఉండడం) ఫీవర్ సర్వేను శనివారం నిర్వహించారు. జిల్లా మలేరియా ప్రోగ్రాం అధికారి ఆదేశాలతో ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వేను నిర్వహించారు. సర్వే 107 మందికి రక్తపీతలు సేకరించి రక్తపరీక్షలను నిర్వహించారు. ఎవరికి మలేరియా నిర్ధారణ నమోదు కాలేదని ఈ వైద్యసిబ్బంది తెలిపారు. తీసిన రక్తనమూనాలను ల్యాబ్‌కు పంపించడం జరుగుతుందని, లక్షణాలు లేకుండా మలేరియా కేసులు ఉన్నట్లయితే ముందస్తుగా గుర్తించి తగిన మందులు అందిస్తున్నామని డా.పుల్లారెడ్డి తెలిపారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ గంగాధర్, ఎంటీఎస్ రామకృష్ణ, ఏఎన్ఎం అనిత, పలువురు ఆశావర్కర్లు, వైద్యఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను జాగ్రత్తగా నిర్వహించాలి



### - రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

ఖమ్మం, మే4, ప్రభాతవార్త:

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను జాగ్రత్తగా నిర్వహించాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించు కునేందుకు వీలుగా స్థానిక ఖమ్మం రూరల్ మండల తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను రిటర్నింగ్ అధికారి శనివారం పరిశీలించారు. పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఓటింగ్ సరళి గురించి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా సాఫీగా జరిగేలా చూడాలని, ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తూ ఎన్నికల సంఘం నియమ,నిబంధనలకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ఓటరు హెల్ప్‌లైన్ కౌంటర్ వద్దనే ఓటరు జాబితాలోని క్రమసంఖ్య, పార్ట్‌నెంబర్‌ను చెక్ చేసు కోవాలని అన్నారు.ఏవైనా సందేహాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించాలని, అన వసర తప్పిదాలకు పాల్పడకూడదని సూచించారు.మైక్రో అబ్జర్వర్లు ఈ ప్రక్రియను నిశితంగా పరిశీలన జరువ తారని అన్నారు. అధికారులు సిబ్బంది మొత్తంగా 10907 మందికి పోస్టల్ బ్యాల ట్ సదుపాయం కల్పించినట్లు తెలిపారు. కాగా ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు శుక్రవారం నుండి మే 8వరకు నిర్వహించు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని రిటర్నింగన అధికారి తెలిపారు.ఈ సందర్భంగా తహశీల్దార్ రామకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

## త్రివేణి విద్యార్థులను అభినందించిన కలెక్టర్

ఖమ్మం విద్యావిభాగం, మే4, ప్రభాతవార్త:




2024 పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన త్రివేణి విద్యార్థులను ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ అభినందించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో త్రివేణి పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గౌతమ్‌ని కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కలెక్టర్ విపి గౌతమ్ అభినందించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి కూడా ఉత్తమ ఫలితాలు సాధించినందుకు అభినందనలు తెలిపారు. త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి, విద్యార్థులు సాధించిన విజయాలపట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సిఆర్‌ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, ఆశోక్, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# మణుగూరు స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరిచిన బ్యాలెట్ యూనిట్లు

- రక్షణ చర్యలు పకడ్బందీగా ఉండాలి
- ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకోవాలి
- పినపాక ఏఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్




మణుగూరు, ప్రభాతవార్త, మే 4 :

పినపాక నియోజకవర్గంలోని మణుగూరు స్ట్రాంగ్‌రూమ్‌కు 312 బ్యాలెట్ యూనిట్లు పోలీసు రక్షణతో చేరవేసినట్లు పినపాక ఏఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ శనివారం తెలిపారు. మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలోని పినపాక అసెంబ్లీ సెగ్మెంట్‌లో రెండు బ్యాలెట్ యూనిట్లు అవసరమున్నందున జిల్లా కేంద్రం స్ట్రాంగ్‌రూమ్ నుంచి మణుగూరుకు తీసుకువచ్చారన్నారు. జిల్లా కేంద్రంలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్‌రూమ్ నుంచి బూర్గంపాడు తహశీల్దార్, ఈవీఎం నోడల్ అధికారి ముజాహిద్ 250 పోలింగ్ స్టేషన్లకు రెండు బ్యాలెట్ యూనిట్లు తీసుకురావడం జరిగిందన్నారు. మణుగూరు జిల్లాపరిషత్ కో-ఎడ్యుకేషన్ హైస్కూలులో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్‌రూమ్‌కు బ్యాలెట్ యూనిట్లు చేరవేసి భద్రపరచడం జరిగిందన్నారు. ఎంపీకి పోటీచేస్తున్న ప్రజాప్రతినిధుల సమక్షంలో బ్యాలెట్ యూనిట్లను పరిశీలించి స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరిచినట్లు తెలిపారు. అనంతరం ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించిన ఓటర్ స్పెషాలిటీ కేంద్రాన్ని పరిశీలించి ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది ప్రతిఒక్కరు తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. తొలుత స్ట్రాంగ్‌రూమ్‌ను, ఓటర్‌స్పెషాలిటీ సెంటర్లలోని రికార్డులను పరిశీలించారు. ఈవీఎం, వీవీప్యాట్స్ భద్రపరిచిన స్ట్రాంగ్‌రూమ్ వద్ద 24గంటలు గట్టి నిఘా ఏర్పాటుచేసి రక్షణసిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వర్తించాలన్నారు. పొరపాటున కూడా స్ట్రాంగ్‌రూమ్‌కు వేసిన సీల్‌ను ఎవరూ తీయకుండా చూడాలన్నారు. బయటివ్యక్తులు రాజకీయ ప్రజాప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది ఎవ్వరూ ఈ పరిసరాల్లోకి రాకుండా రక్షణ సిబ్బంది కాపలా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి, రెవెన్యూ సిబ్బంది, రాజకీయ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వర్కర్స్‌యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

మణుగూరు, ప్రభాతవార్త, మే 4 :



తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్‌యూనియన్ మణుగూరు బ్రాంచి నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా రావులపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా దుర్గయ్య, కార్యదర్శిగా పొడుతూరి లక్ష్మినారాయణ, సహాయకార్యదర్శిగా పి.నర్సింహారావు, కోశాధికారిగా యాకయ్యతో పాటు మరో 16మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్రనాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు ఎం.రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ గ్రామాల్లో ఫీవర్ సర్వే

మణుగూరు, ప్రభాతవార్త, మే 4 :



మణుగూరు మండలంలోని మారుమూల అడవుల్లో గల ఆదివాసీ గిరిజన గ్రామాల్లో శనివారం ఫీవర్ సర్వే నిర్వహించారు. ప్రతిసంవత్సరం మే నెలలో మలేరియా హైరిస్క్ గ్రామాల్లో ఫీవర్ సర్వే నిర్వహించడం జరుగుతుందని ఏఎంవో వెంకటేశ్వర్లు తెలిపారు. అందులో భాగంగానే మండలంలోని ఏడు ఆదివాసీ గిరిజన గ్రామాలను గుర్తించి తొలిరోజు మూడు గ్రామాలు బుడుగుల, ఖమ్మంతోగు, బుగ్గల్లో రక్తనమూనాలు సేకరించడం జరిగిందని, హెల్త్‌క్యాంప్ నిర్వహించి ఉచితంగా మందులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటేశ్వర్లు, ఎస్‌యూవో లింగ్యానాయక్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## మణుగూరులో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్

మణుగూరు, ప్రభాతవార్త, మే 4 :

మణుగూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఇందిరాక్రాంతి భవనం నందు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్(వీఎఫ్‌సీ)ను ఏర్పాటు చేసినట్లు శనివారం పినపాక నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ తెలిపారు. పోలింగ్ రోజు విధుల్లో ఉండే పోలింగ్ సిబ్బంది తమ ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం ఓటర్ ఫెసెలిటేషన్ సెంటర్(వీఎఫ్‌సీ)ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని పోలింగ్ రోజు విధుల్లో ఉండే పోలింగ్ సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.




## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, మే 4 :



భద్రాద్రి జిల్లా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో నిర్వహించిన జనజాతర సభకు విచ్చేసిన రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని శనివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిలిచిపోయిన ఓబీ కంపెనీల పనులు

- డ్రైవర్ల వేతనాల పెంపు విషయంలో వివాదం

మణుగూరు, ప్రభాతవార్త, మే 4 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఓబీ కంపెనీలలో పనులు నిలిచిపోయాయి. మణుగూరు ఏరియా ఓబీ కంపెనీల్లో పనిచేసే వాహన డ్రైవర్లకు వేతనాలు పెంచాలని కోరుతూ డ్రైవర్లు ఓబీ కంపెనీల యాజమాన్యాలతో చర్చలు జరిపారు. ఈ వేతనాల పెంపు విషయంలో డ్రైవర్లకు యాజమాన్యానికి మధ్య వివాదం ఏర్పడడంతో శుక్రవారం అర్థరాత్రి నుంచి ఓబీ కంపెనీల్లో పనులు నిలిచిపోయాయి. దీంతో ఓబీ వెలికితీతకు అంతరాయం ఏర్పడింది.

## తుళ్ళూరికి అభినందనల వెల్లువ

అశ్వాపురం,మే04,ప్రభాతవార్త.



భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా ఖమ్మం పార్లమెంటు అభ్యర్ధి రఘురామ్‌రెడ్డి గెలుపుకోసం అహర్నిశలు కృషిచేస్తూ, శనివారం కొత్తగూడెంలో జరిగిన జనజాతర సభకు ఏర్పాట్లుచేసిన ఉమ్మడి ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్యను పొంగులేటి సమక్షంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందిచడంపట్ల మండల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తంచేస్తూ అభినందనలు తెలిపారు. తుళ్ళూరికి అభినందనలు తెలిపినవారిలో ఎంపీపీ ముత్తినేని సుజాత జిల్లా మండల పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు షరీఫుద్దీన్ ఎస్‌కే ఖదీర్ ముత్తినేని శ్రీనివాసరావు ఓరుగంటి రమేష్ వేములపల్లి రమేష్ బొబ్బల నాగేశ్వరరావు తునికేసి సురేందర్‌రెడ్డి తదితరులున్నారు.

## వీటీసీలో సమస్యలు పరిష్కరించాలి

మణుగూరు, ప్రభాతవార్త, మే 4 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎంవీటీసీలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ ఇన్‌చార్జి నాగేల్లి వెంకటేశ్వర్లు శనివారం ఎంవీటీసీ మేనేజర్ జి.నాగేశ్వరరావును కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తరగతి గదుల్లో ఏసీ సౌకర్యంతో పాటు పలురకాల సమస్యలను పరిష్కరించాలని, రిఫ్రిజిరేటర్లను మరమ్మత్తు చేయించాలని తదితర సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేసినట్లు తెలిపా రు. నాయకులు లక్ష్మణ్, కీర్తి శ్రీనివాస్, మురళీకృష్ణ, రామ్ చందర్, వేదవ్యాస్, రమేష్, హనుమంతరావు, రవి పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటికి ఆహ్వానం అందజేసిన ఎంపీపీ

అశ్వాపురం,మే04,ప్రభాతవార్త.



అశ్వాపురం ఎంపీపీ ముత్తినేని సుజాత -శ్రీనివాసరావు దంపతుల మనుమరాలు హన్విక అన్నప్రాసన వేడుకకు హాజరు కావాలని శనివారం రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణం పౌరసమాచార శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఎంపీపీ దంపతులు ఆహ్వానపత్రిక అందజేశారు. రాహుల్-తేజస్వి దంపతుల తనయ అన్నప్రాసన వేడుక (నేడు)ఆదివారం మండలకేంద్రంలోని తుళ్ళూరి ఫంక్షన్‌హాల్‌లో జరుగనుంది. ఆహ్వానపత్రిక అందజేసినవారిలో నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్‌రెడ్డి వున్నారు.

## వైద్యశిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

పినపాక, మే 04, ప్రభాతవార్త

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో గ్రామాల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిహెచ్‌సి వైద్యురాలు దుర్గాభవాని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య అధికారుల ఆదేశాల మేరకు మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో శనివారం వైద్యశిబిరం ఏర్పాటు చేసి ఇంటింటికి ఫీవర్ సర్వే నిర్వహించారు. గ్రామంలో 230 జనాభా ఉండి 44 కుటుంబాలు ఉన్నాయన్నారు. సర్వేలో భాగంగా జ్వరం లక్షణాలు ఉన్న 22 మందిని పరీక్షించగా వారిలో ఇద్దరికి మలేరియా ఉన్నట్టు గుర్తించామన్నారు. ఆరుగురి నుంచి రక్తనమూనాలు సేకరించామని తెలిపారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై స్థానికులకు అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రజలు తమ నివాసాల చుట్టపక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్యదర్శి ప్రశాంతి, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్





ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల ఇల్లెందు తహస్దిర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంపి ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని శనివారం పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ తీరును సిబ్బందని అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి ఇబ్బందులు, సమస్యలను తలెత్తకుండా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను నిర్వహించాలని అందుకు సంబందించిన పలు సలహాలు, సూచనలను సిబ్బందికి సూచించారు. అనంతరం పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సదుపాయాలను ఆమె స్వయంగా పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలకు జిల్లాలో మొత్తం 5 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. అదే విధంగా వయోవృధ్దులకు సంబందించి ఇంటివద్దకు వెళ్లి ఓట్లు వేయించే ప్రక్రియ సైతం కొనసాగుతుందని ఇప్పటికే 50శాతం ఓటింగ్ పూర్తయ్యిందని తెలిపారు. జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలకు సంబందించిన ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. జిల్లాలో 1105 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామన్నారు. 239s సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించి అందుకు సంబందించిన ఏర్పాట్లను సైతం పూర్తి చేశామన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో నిఘాకెమారాలను ఏర్పాటు చేశామన్నారు. లైవ్ ద్వారా ఎన్నికల సరళిని సులభతరంగా క్షణ్ణంగా పరిశీలించేందుకు దోహదపడుతాయని పేర్కొన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్‌కు సంబందించి పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిస్టేషన్‌ను ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఇల్లెందు తహసిల్దార్ రవికుమార్, రిటర్నింగ్ అధికారి కాశయ్యతో కలెక్టర్ సమావేశమై ఎన్నికలపై చర్చించారు. అనంతరం సింగరేణి పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్‌రూంను సైతం వారు పరిశీలించారు.

.

# భగీరథ లీకేజీపై కలెక్టర్ ఆగ్రహం



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు పట్టణంలోని కోర్టు సమీపంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీపై జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ విషయమై ఇల్లెందు తహసిల్దార్ రవికుమార్‌కు ఉదయాన్నే ఫోన్ చేసి పైప్‌లైన్ లీకేజీ ప్రదేశాన్ని పరిశీలించి వెంటనే అధికారులతో మాట్లాడి లీకేజీ మరమ్మత్తులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో తహసిల్దార్ రవికుమార్ పైప్‌లైన్ లీకేజీ ప్రదేశాన్ని పరిశీలించి మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడగా వాటర్ ప్రెషర్ ఎక్కువ కావడం వల్ల పైప్‌లైన్ లీకేజీకి గురైనట్లు తెలుపగా పది రోజుల్లో మరమ్మత్తు పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు తహసిల్దార్ రవికుమార్ జిల్లా కలెక్టర్‌కు తెలిపారు. పైప్‌లైన్ ద్వారా నీటి సరఫరా జరిగే ప్రాంతాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తహసిల్దార్‌కు ఆదేశించారు. అవసరమైన వేసవి దృష్ట్యా గ్రామపంచాయతీలకు ప్రత్యేక ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని అందుకు సంబందించిన చర్యలు వెంటనే చేపట్టాలని ఇల్లెందు పర్యటనకు వచ్చిన నేపథ్యంలో తహసిల్దార్‌ను ఆదేశించారు.

# మండుతున్న ఎండల దృష్ట్యా పనివేళలు మార్చరూ!

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

సింగరేణి ఉపరితల గనుల్లో మండుతున్న ఎండల దృష్ట్యా అధిక ఉష్ణోత్రలు నమోదవుతున్నాయని ఫలితంగా కార్మికులు అస్వస్థతకు గురవుతున్నారని కార్మికుల ఆరోగ్యం దృష్ట్యా పనివేళల్లో మార్పులు చేయాలని ఏఐటియూసీ ఆధ్వర్యంలో గనులు, విభాగాల్లో శుక్రవారం వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు దాసరి రాజారాం, గడదాసు నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ వందేళ్ల తర్వాత ఈ యేడాది అధిక ఉష్ణోత్రలు నమోదవుతున్నాయని ఫలితంగా ఉపరితలగనుల్లో, సీహెచ్‌పీ ప్రాంతాల్లో పనిచేసే కార్మికులు తీవ్ర ఉష్ణతాపంలో పనిచేయాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికే కొంత మంది కార్మికులు అస్వస్థతకు గురవుతున్నారని పేర్కొన్నారు. గతేడాది ఏప్రిల్ మాసంలోనే ఉష్ణోగ్రతల నేపథ్యంలో పనివేళల్లో మార్పులు చేశారని కానీ ఈ సంవత్సరం మే మాసం వచ్చిన అందులో రికార్డు స్థాయిలో



గతంలో ఎన్నడూ లేని విధంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని ఒక వైపు ప్రభుత్వం, వాతావరణ శాఖ సూచిస్తున్నప్పటికీ సింగరేణి యాజమాన్యం పట్టించుకోకపోవడంపై ఆంతర్యమేమిటోనని ఆవేదన వ్యక్తం చేశారు. అధిక ఉష్ణోగ్రతల వల్ల కార్మికులకు ప్రాణాపాయం. అస్వస్థతకు గురైతే అందుకు యాజమాన్యమే బాధ్యత వహించాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలోపెట్టుకుని పనివేళల్లో మార్పులు చేయాలని ఇప్పటికే పలుమార్లు విన్నవించామని పేర్కొన్నారు. లేని పక్షంలో యాజమాన్యమే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జేకేఓసీ, సెక్యూరిటీ, సీహెచ్‌పి తదితర విభాగాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## పని వేళలు మార్చాలని నల్లబ్యాడ్జీలతో నిరసన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

వేసవి దృష్ట్యా సింగరేణిలో పని వేళలు మార్చాలని డిమాండ్ చేస్తూ ఎఐటియుసి ఆధ్వర్యంలో ఓసిపి 3లో శనివారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ప్రాజెక్ట్ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశార. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకొని మొదటి షిఫ్ట ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, రెండవ షిఫ్ట్ మధ్యాహ ్నం 4గంటల నుంచి రాత్రి 11గంటల వరకు మార్చి కార్మికులు అస్వస్థతకు, ప్రమాదానికి గురికాకుండా పని వేళలు మారుస్తూ సర్క్యూలర్ జారీ చేసి, ఎండలు తగ్గు ముఖం పట్టే వరకు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్.ప్రకాష్, కేంద్ర కార్యదర్శి రాజారత్నం, బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్, నాయకులు బి.శాంసన్, ఎజ్జ రాజయ్య, మోటపలుకుల మహేందరే, పి.సంపత్, మహమ్మద్ అలీ, కృష్ణ, రామయ్య కుమార్, మోహన్ తదితరులున్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## లక్ష్యానికి మించి ఉత్పత్తి సాదించిన ఇల్లందు ఏరియా : జీఎం జాన్ ఆనంద్

ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త4:



ఇల్లందు ఏరియా ఏప్రిల్ నెలకు సంస్థ నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యానికి మించి బొగ్గు ఉత్పత్తిని సాధించిందని ఏరియా జీఎం జాన్ ఆనంద్ తెలిపారు.శనివారం అయన ఏప్రిల్ నెలలో సాధించి బొగ్గు ఉత్పత్తి,రవాణకు సంబంధించిన వివరాలను తెలిజేశారు.ఈ సందర్భగ అయన మాట్లాడుతూ,నిర్ధేశితబొగ్గు ఉత్పత్తి లక్ష్యం 3.05లక్షల టన్నులగాను,3.29లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించగ,రైల్వే ద్వార 1.05లక్షల టన్నులు,రోడ్డు మార్గంలో 0.42లక్షల టన్నుల బొగ్గును రవాణ చేసినట్లు తెలిపారు.రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తే లక్ష్యంగ సంస్థ పనిచేస్తుందన్నారు.ఇందకు సహకరించిన కార్మికులు, అధికారులు,యునియన్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సువర్చల ఆంజనేయ ఆలయానికి రూ.లక్ష విరాళం



ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త4:

24ఏరియాలోని సువర్చల సమేత ఆంజనేయస్వామి ఆలయంకు పౌర విమాన మంత్రిత్వశాఖలో పనిచేస్తున్న సమితబ్ సర్కార్ తన వంతు సహాయాంగారూ.లక్ష పదకొండు వేల పదహార్లు విరాలంగ ఇచ్చారు.గత కొన్ని నెలల క్రితం ఈ ఆలయాన్ని సందర్శించిన అయన తను అకున్నది సాదించంటతో మొక్కుతీర్చుకునేందుకు వచ్చి శనివారం అ మొత్తాన్ని ఆలయ పూజారీ,కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్బంగ కమిటీ వారు దాతకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకుడు శ్రీనివాస చార్యులు,సభ్యులు అంజిరెడ్డి,దాట్ల వెంకన్న,కమరాజు,శ్రీను తదితరుల పాల్గొన్నారు.

## గాలి భీభత్సంతో కుప్పకూలిన ఇళ్లు



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు మండల వ్యాప్తంగా శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ఒక్కసారిగా వీచిన ఈదురు గాలులు భీభత్సం సృషించాయి. వేగంగా వీచిన ఈదురుగాలులతో అక్కడక్కడ చెట్లకొమ్మలు విరిగిపడ్డాయి. ఒకానోక ఆకాశమంతా మేఘావృతం కావడంతో వర్షం పడుతుందని భానుడి ప్రతాపం నుంచి ఉపశమనం పొందవచ్చని ప్రజలంతా భావించినా అలా అక్షింతల వలె చినుకులు పడి మబ్బులు ముఖం చాటేయడంతో మరల బానుడు తన ప్రతాపాన్ని చూపించ సాగాడు. ఈక ఈదురు గాలులు సృష్టించిన భీభత్సంతో పోలారం గ్రామపంచాయతీ శీతలతండా ప్రమాగంలోని ఓ రేకుల ఇళ్ల పూర్తిగా నేలమట్టమయ్యింది. దీంతో ఇంట్లోని సమాన్లన్ని దెబ్బతినడంతో బాధితుల రోధనలు మిన్నంటాయి. తమకునిలువ నీడలేకుండా పోయిందని ప్రభుత్వం, అధికారులు స్పందించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# ఉపాధి కూలీలకు వడదెబ్బ అవగాహన

**-ఓఆర్ఎస్ ప్యాకెట్ల అందజేత**

*కాటారం, మే 4, ప్రభాతవార్త*

కాటారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో చింతకాని గ్రామంలో శనివారం ఉపాధి హామి కూలీలకు వడదెబ్బ గురించి అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. వడదెబ్బ తాకినప్పుడు లక్షణాలు మొదటగా తీవ్రమైన తలనొప్పి వస్తుందని, నాడీ వేగంగా కొట్టుకుంటుందని, నాలుక తడారిపోయి ఎండిపోతుందని తెలిపారు. శరీరంలో నీటి తీవ్రత శాతం తగ్గిపోతుందని, మనిషి పాక్షికంగా లేదా పూర్తిగా అపస్మారక పరిస్థితికి చేరడం జరుగుతుందని అన్నారు. వడదెబ్బ తగిలితే చేసే ప్రథమ చికిత్స వెంటనే నీడకు చేర్చి, సదరు వ్యక్తి శరీరాన్ని తడి గుడ్డతో తుడవాలని, ఉప్పు



కలిపిన మజ్జిగ, కొబ్బరి నీళ్ళు, గ్లూకోజ్ లేదా ఓఆర్ఎస్ కలిపిన నీటిని త్రాగించాలి సూచించారు. ప్రథమ చికిత్స అనంతరం వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లాలని తెలిపారు. వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలతో భాగంగా బయట ఎండ తీవ్రత బాగున్నప్పుడు అత్యవసరమైతేనే బయటికి వెళ్లాలని, తప్పనిసరిగా బయటికి వెళ్లే పరిస్థితి అయితే టోపి తప్పక ధరించాలని అన్నారు. ఎండకు తట్టుకోనే నూలు వస్త్రాలన ధరించాలని, నీరు ఎక్కువగా తీసుకోవాలని, ఎండ తీవ్రతగా ఉన్నప్పుడు బైకు ప్రయాణాలు పెట్టుకోకూడదని సూచించారు. కార్యక్రమం అనంతరం ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఇట్టి అవగాహన కార్యక్రమంలో స్థానిక మండల వైద్యాధికారిణి డాక్టర్ గీత మరియు ఏఎన్ఎం లక్ష్మి మరియు ఆశలు జయప్రద, నాగమణి పాల్గొన్నారు.

# వడదెబ్బతో చనిపోయిన బొట్ల పోశాలు కుటుంబాన్ని ఆదుకోవాలి

**-సిపిఎం రాష్ట్ర, జిల్లా**

**నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి**

*రేగొండ, మే 4, ప్రభాతవార్త*

మండలం చిన్న కొడపాక గ్రామానికి చెందిన బొట్ల పోశయ్య ఎండ దెబ్బకు గురై శుక్రవారం సాయంత్రం మృతి చెందాడు. శనివారం సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండి అబ్బాస్, సిపిఎం పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు, సిపిఎం పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ్ రెడ్డి లు పోశయ్య కుటుంబాన్ని పరామర్శించి, మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత పది రోజులుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో తీవ్రమైనటువంటి ఎండలు వస్తున్నాయి అని అన్నారు. ఎండ దెబ్బ తగిటి



బొట్ల పోచయ్య మరణించడంతో ఆ కుటుంబం బజారున పడింది అని ఆవేదన వ్యక్తం చేశారు. పోశయ్య కుటుంబానికి 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. దుక్క శోకంలో ఉన్న ఆ కుటుంబాన్ని ఓదార్చారు. పరామర్శించిన వారిలో సిపిఎం పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి సారంపల్లి వాసుదేవ్ రెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు ఎం.సుక్కయ్య, రాగుల రమేష్, గొడుగు ఎంకటి, వెలిశెట్టి రాజయ్య, సకినాల మల్లయ్య, ఆతుకూరి శ్రీధర్, సీనియర్ జర్నలిస్టు డి. రాజేందర్, కోకిల చంద్రమౌళి ఉన్నారు.

# తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటి (టిపిజేఏసి)

**-కాటారంలో కరపత్రాల ఆవిష్కరణ**

*కాటారం, మే 4, ప్రభాతవార్త*

గత పదేళ్లుగా కేంద్రంలో మోదీ ప్రభుత్వం చేసిన నిరంకుశ, ప్రజావ్యతిరేక పాలనను, అవినీతిని ప్రజలు ప్రశ్నించండి, తెలంగాణ రాష్ట్రంలో భూపాలపల్లి జిల్లా ప్రజలకు టిపిజేఏసి రాష్ట్ర నాయకులు రమాదేవి పిలుపు..తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టిపిజేఏసి) ఆధ్వర్యంలో రానున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో మే 2 నుండి మే 11 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న 10 రోజుల ప్రచార కరపత్రాలు కాటారంలో విడుదల చేయడం జరిగింది. సమావేశంలో కరపత్రాల ఆవిష్కరణలో తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటి రాష్ట్ర కో కన్వీనర్ తెలంగాణ ప్రజా ఫ్రంట్ కో కన్వీనర్ రమాదేవి మాట్లాడుతూ ప్రజల నిజమైన ఆకాంక్షలను ఎన్నికలలో ప్రచారం లో కి తీసుకు రాకుండా, బిజెపి నాయకులు, ముఖ్యంగా దేశ ప్రధాని మోదీ ముస్లింలు, మంగళ సూత్రాలు లాంటి అంశాలను ప్రస్తావిస్తూ, చర్చను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దివాళా తీసిందని, నిరుద్యోగం ధరలు విపరీతంగా పెరిగిపోయా యని, ప్రజలు నిత్య జీవిత సమస్యలతో పోరాడు తున్నారని, కానీ వీటిని పట్టించు కోకుండా, మతం, దేవుడు, ముస్లిం ప్రజలపై విద్వేషం పునాదిగా మోదీ ప్రచారం సాగిస్తున్నారని, దీనిని తెలంగాణ ప్రజలు తిప్పికొట్టాలని ఆమె పిలుపు ఇచ్చారు. బిజెపి



నాయకులు నైతిక విలువలు కూడా విస్మరిస్తున్నారని, బెంగుళూర్ లో బిజెపి భాగస్వామ్య పార్టీ నాయకుడు ఎంపి స్త్రీలపై జరిపిన అత్యాచారాలు జుగుప్సాకరంగా ఉన్నాయనీ, అటువంటి వ్యక్తికి మోదీ ప్రచారం చేశాడని విమర్శించారు. తెలంగాణ ప్రజలు మత సామరస్యంతో శతాబ్దాల పాటు జీవించారని, ఇప్పుడు ఆ సామరస్య వాతావరణాన్ని బిజెపి నాయకులు విద్వేశంతో నింపుతున్నారని, ప్రజలు వాళ్ళ మాయలో పడకుండా ఉండాలని ఆమె కోరారు. గత పది సంవత్సరాల నుండి దేశంలో రైతాంగ సమస్యలను పరిష్కరించకుండా 2019 సంవత్సరం ఎన్నికల్లో గెలిచిన వెంటనే మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకు వచ్చారు. రైతాంగ ఉద్యమ ఫలితంగా గత మూడు సంవత్సరాల క్రితం ఈ నల్ల చట్టాలను రద్దు చేస్తూ ప్రధాని మోదీ రైతాంగానికి రాత పూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేస్తానని చెప్పి మోసం చేశారు. ఈ హామీలు అమలు చేయనందున, బిజెపి కేంద్ర ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. మోదీ ఆర్థిక విధానాల వల్ల కోట్లాది మంది బిలియనీర్లుగా మారారని, దేశ సంపదను దోచుకున్నారని, మిగిలిన ప్రజలు పేదరికంలో కూరుకుపోయారని, దేశంలో ఆర్థిక వ్యత్యాసాలు బాగా పెరిగిపోయాయని విమర్శించారు. ఏ సమయంలో బిజెపి ని కేంద్రంలో మళ్లీ అధికారంలో రాకుండా, ప్రజలు చిత్తుగా ఓడించాలని ఆమె పిలుపు ఇచ్చారు. దేశమంతా ముఖ్యంగా ఉత్తర భారత దేశంలో బిజెపి వ్యతిరేక గాలులు వీస్తున్నాయని, అందుకే మోదీ మత విద్వేషాలు రెచ్చగొట్టడానికి పూనుకుంటున్నాడని అన్నారు. దక్షిణాదిలో బిజెపికి ఏ మాత్రం స్థానం లేకుండా చేయాలని ఆమె కోరారు. స్థానిక యాత్రలు, ర్యాలీలు,సభలు, పత్రికా విలేఖరుల సమావేశాల రూపంలోనూ,కరపత్రాలు, పోస్టర్ల ప్రచారం రూపంలోనూ, వాస్తవ పరిస్థితులను, బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించవలసిన అవసరాన్ని ప్రజలలోకి తీసుకువెళ్తామని అన్ని మండల కేంద్రాలలో సమావేశాలు ఉంటాయని ఈ ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా నాయకులు పీక కిరణ్ అక్కల బాపు దయ్యం పోచయ్య వావిళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

# ప్రారంభమైన హోమ్ ఓటింగ్ ప్రక్రియ

## నియోజకవర్గంలో 172 మంది గుర్తింపు

**ఇంటివద్దనే ఓటు వేసిన దివ్యాంగులు, వృద్ధులు**



*అశ్వారావుపేట రూరల్, మే 4 (ప్రభాతవార్త):*

పార్లమెంట్ ఎన్నికల నేపధ్యంలో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు అశ్వారావుపేట నియోజకవర్గంలో శనివారం హోమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. ఖమ్మం పార్లమెంట్ స్థానానికి గాను 85 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులు, దివ్యాంగులకు ఎన్నికల కమీషన్ ఇంటివద్దనే ఓటు హక్కు వినియోగించుకునే వెసులుబాటు కల్పించింది. ఈ క్రమంలో శనివారం నియోజకవర్గంలో ప్రారంభించిన ఈ ప్రక్రియను స్థానిక తహశీల్దార్ కృష్ణ ప్రసాద్ పర్యవేక్షణలో బూత్‌ల వారీగా గుర్తింప బడిన వయో వృద్ధులు, దివ్యాంగుల వద్దకు నేరుగా ఎన్నికల సిబ్బంది వెళ్ళడం జరిగింది. పటిష్ట చర్యల మధ్య, నిఘాల మధ్య ఓటరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు ఏర్పాటు చేశారు. అనంతరం వాటిని ప్రత్యేక బాక్స్‌లో భద్రపరిచారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో మొత్తం 172 మంది ఇలా ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునే వారిలో ఉండగా వారిలో వయోవృద్ధులు 81 మంది, వికలాంగులు 91 మంది ఉన్నారని అశ్వారావుపేట నియోజకవర్గ ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి వేణుగోపాల్ తెలిపారు. కాగా శనివారం ఈ ప్రక్రియ ద్వారా అశ్వారావుపేట నియోజకవర్గంలో 172 మందికి గాను 108 మంది ఇంటివద్దనే ఓటు హకు వినియోగించుకున్నారని తెలిపారు. కావున గుర్తింప బడిన వయోవృద్ధులు, దివ్యాంగులు ఈ మూడు రోజులు ఇంటి వద్దనే ఉండి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది, పోలీస్ డిపార్ట్మెంట సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి

*జనగామ టౌన్, మే 4 (ప్రభాతవార్త):*

ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా స్వీప్ నోడల్ అధికారి వినోద్‌కుమార్ తెలిపారు. శనివారం భువనగిరి-14 పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని జనగామ అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించి స్వీప్ కార్యక్రమంలో భాగంగా భారత ఎన్నికల సంఘం దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్లకు కల్పిస్తున్న సదుపాయాల గురించి జిల్లా స్వీప్ నోడల్ అధికారి వినోద్‌కుమార్ ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోవృద్ధులు, వికలాంగుల కోసం పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపుల ఏర్పాటు, ప్రత్యేక క్యూపద్ధతి, వారిని ఇంటినుంచి పోలింగ్ కేంద్రానికి తీసుకవచ్చేందుకు ఆటో సదుపాయం, పోలింగ్ కేంద్రానికి వచ్చిన తరువాత నడవలేని వారికొరకు వీల్‌చైర్ సదుపాయం తదితర అన్ని సౌకర్యాలను కల్పించినట్లు వివరించారు. అదేవిధంగా సైన్ లాంగ్వేజ్ ఇన్స్ట్రక్టర్ వినోద్ చేత అంగన్‌వాడీ టీచర్లకు సైన్ లాంగ్వేజ్‌పై శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న వయోవృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లందరూ తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడబ్ల్యూడీ, వయోవృద్ధుల నోడల్ అధికారి సరిత, డీడబ్ల్యుఓ జయంతి, సీడీపీవోలు వయోవృద్ధుల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, వికలాంగుల అసోసియేషన్ సభ్యులు, ట్రాన్స్‌జెండర్లు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు పాల్గొన్నారు.

## వైష్ణవి హైస్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
అనుమతులు లేని పాఠశాల పేరుచెప్పి ప్రజలను, విద్యార్థులను, అధికారులను మోసం చేస్తున్న వైష్ణవి హైస్కూల్ యాజమాన్యం, పాఠశాల టీచర్లపై తగిన చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు అభిగౌడ్ డిమాండ్‌చేశారు. జనగామలోని ఎన్ఎస్‌యుఐ పట్టణ అధ్యక్షులు కార్తిక్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు చిలువేరు అభిగౌడ్ మాట్లాడుతూ జనగామలోని వైష్ణవిస్కూల్ 2018లో ఎటువంటి అనుమతులు లేకుండా పాత బిల్డింగ్ నుంచి కొత్తబిల్డింగ్‌కు మార్చి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బిల్డింగ్ షిఫ్టింగ్ అనుమతి, ఫైర్‌సేఫ్టీ లేకుండా శ్రీచైతన్య అనే కార్పోరేట్ విద్యాసంస్థ పేరుతో అప్పటి నుంచి ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కానీ అప్పటికి ఆ పాఠశాలకు వైష్ణవి హైస్కూల్ మీద అనుమతి ఉందని, ఎన్ఎస్‌యుఐ తరుపున రెండేళ్లు పోరాడి వారు చేసిన తప్పులను అధికారులకు సాక్ష్యంగా ఇచ్చినా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో దేవసేన ను కలిసి తెలిపినట్లు వివరించారు. దీంతో ఆర్‌జేడీ ఆదేశాల మేరకు వైష్ణవి పాఠశాలను మే, 2023న సీజ్ చేయడం జరిగిందన్నారు. దీంతోపాటు ఫైర్‌సేఫ్టీ సర్టిఫికెట్‌ను కూడా ఫోర్జరీ చేయగా దానిపై కూడా పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ అయ్యిందన్నారు. ఇంత జరిగినా పాఠశాల యాజమాన్యం అధికారుల అండదండలతో దొడ్డిదారిన సీజ్‌చేసిన పాఠశాల బిల్డింగ్‌కే సీజ్‌చేసిన అధికారులు అనుమతి ఇచ్చారని, అలాగే మరోసారి శ్రీచైతన్య పేరు వాడకూడదని డీఈఓ పలుమార్లు హెచ్చరించినా అదేపద్ధతిలో నడుస్తు మళ్లీ ప్రజలను, విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ఈవిషయం గమనించి వారు చెప్పే మోసపూరితమైన మాటలతో శ్రీచైతన్య స్కూల్ ఉందని చెబుతూ మోసం చేస్తున్నారని, వారి మాటలను నమ్మకుండా మనదగ్గర లేని పాఠశాల పేరు మీద ఫీజులు తీసుకుంటూ పెద్దమోసానికి తెరలేపుతున్నారని ఆరోపించారు. ప్రజలు ఎవరూ కూడా ఆ పాఠశాలలో అడ్మిషన్ తీసుకోవద్దని ఈసందర్భంగా కోరారు. ఈవిషయమై డీఈఓకు తెలియచేయగా శ్రీచైతన్యకు ఎటువంటి అనుమతులు లేవని, అందులో అడ్మిషన్స్ తీసుకోవద్దని వారిపై తగిన చర్యలు తీసుకుంటామాని తెలిపారన్నారు. కాగా, ప్రతీ గ్రామంలో ఉన్న ఎన్ఎస్‌యుఐ నాయకులకు సామాజిక బాధ్యత ఉన్న ప్రతీ ఒక్కరు వైష్ణవి హైస్కూల్ పేరుమీద ఉన్న పాంప్లెంట్స్ పంచుతూ శ్రీచైతన్య పేరు చెప్పి తిరిగే వారిని అడ్డుకొని ప్రశ్నించి అధికారులకు సమాచారం అందించాలని కోరుతున్నామన్నారు. సమావేశంలో లింగాలఘణపురం మండల అధ్యక్షులు ధీరజ్, టౌన్ కమిటీ మెంబర్స్ మల్లికార్జున్, అభిషేక్, జనగామ మండల ఉపాధ్యక్షులు ప్రేమ్ పాల్గొన్నారు.

## మూకుమ్మడిగా రాజీనామా చేసిన బీఎస్పీ నాయకులు

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**
తంగళ్ళపల్లి మండలంలో బీఎస్పీ మొత్తం ఖాళీ అయింది. ఈ మేరకు మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి బీఎస్పీ నాయకులు పార్టీకి మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ మండల అధ్యక్షుడు ప్రేమ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడుగు, బలహీన వర్గాల ప్రజలను అణిచివేస్తున్నారని అన్నారు. దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిజెపి, కాంగ్రెస్‌తో జరుగుతున్న రాజకీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకొని భారత రాజ్యాంగానికి ముప్పు పొంచి ఉందని భావించి, ఈ పార్టీల నుంచి దేశాన్ని కాపాడుకోవడానికి బహుజన సమాజ్ పార్టీకి రాజీనామా చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రీయ పార్టీలే రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుతాయని ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో స్థానిక ఎమ్మెల్యే కెటిఆర్ సమక్షంలో మండల బిఎస్పీ పార్టీని పూర్తి ఖాళీ చేసి, టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో శ్యాగ యాదగిరి, నరసింహులు, రాజకుమార్, మహేష్, కిషన్, సురేష్, అజయ్, ములిగే ప్రేమ్ కుమార్, రాజేష్, వెంకటేష్, రవీందర్ తదితరులున్నారు.

## టిడిపి నేత కంచి రమేష్ పార్థివదేహానికి వైరా ఎమ్మెల్యే నివాళి



**కారేపల్లి, మే 4,, ప్రభాతవార్త :**
కారేపల్లి బస్టాండ్ సెంటర్ కు చెందిన టిడిపి పార్టీ సీనియర్ నాయకులు, ఎన్టీఆర్ వీరాభిమాని కంచి రమేష్ నాయుడు (54) శుక్రవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ శుక్రవారం రాత్రి రమేష్ పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కారేపల్లిలో టిడిపి అంటే ముందుగా గుర్తొచ్చేది కంచి రమేష్ నాయుడు అని, ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ఎన్టీఆర్ పై తనకు ఉన్న అభిమానాన్ని చాటుకునేవాడన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కార్యక్రమాలు నిర్వహించి ముగ్గుల పోటీల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో కంచి రమేష్ నాయుడు ముందుండి కార్యక్రమాన్ని విజయవంతంవ చేసేవాడని రమేష్ నాయుడుతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. రమేష్ నాయుడుకు నివాళులర్పించిన వారిలో పలువురు మండల కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు పగడాల మంజుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ మేదరి వీర ప్రతాప్ టోనీ తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్కేగైస్ ఉద్దీన్



**కారేపల్లి, మే 4, ప్రభాతవార్త :**
కారేపల్లి ఎస్ఐగా పని చేసిన పుష్పాల రామారావు మాతృమూర్తి పుష్పాల ఇందిరమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. కారేపల్లి బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎస్కే గౌసుద్దీన్ శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి వెళ్లి, పుష్పాల ఇందిరమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎస్సై రామారావు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌసుద్దీన్ ఖలీలుల్లా ఖాన్ సద్దాం హుస్సేన్ మోసిన్ అబ్దుల్ వహీద్ సోను ముస్తఫా కొడదల కృష్ణ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలి

**ఎలిగేడు,ప్రభాతవార్త :**
వేసవిలో గ్రామాల్లో నీటి సమస్య రాకుండా అధికారులు ఎంపీటీసీలు సమన్వయంతో పనిచేసి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఎలిగేడు ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు అన్నారు. శనివారం ఎలిగేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ స్రవంతి అధ్యక్ష తన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. అధికారులు రాసుకొని వచ్చిన వివరాలను చదివి వినిపించారు. గ్రామాల్లో ఏ సమస్యలు ఉన్నాయో ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులకు అవగా హన లేనట్టు మౌనంగా ఉండడం కనిపించింది. ఎంపీపీ స్రవంతి మోహన్‌రావుమాట్లాడుతూ గ్రామా ల్లో పారిశుద్ధ్యం నీటి సమస్యపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ ద్వారా అన్ని గ్రామాలకు సరిపడా మంచినీరు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున గ్రామాల్లో వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన చర్యలు నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.




### కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## హోమ్ ఓటింగ్ వినియోగించుకున్న వృద్ధులు



**కారేపలి, మే 4, ప్రభాతవార్త :**
కేంద్ర ఎన్నికల సంఘం లో క సభ ఎన్నికల్లో మొదటి సారిగా ప్రవేశపెట్టిన ఇంటి నుంచే ఓటు హక్కును వినియోగించుకునే ప్రక్రియ ప్రారంభమైంది సింగరేణి మండలంలో 82 మంది హోమ్ ఓటింగ్ను వినియోగించుకోనున్నారు శనివారం పేరుపల్లి గుంపల్లిగూడెం మాదారం చీములవారిగూడెం పరిధిలో 18 మంది ఇంటి వద్ద తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు . 85 సంవత్సరాలు పైపడిన వృద్ధులు, 40 శాతానికి మించి వైకల్యం ఉన్న దివ్యాంగులు ఈ విధానంలో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇప్పటికే ఇంటి నుంచి ఓటు వేసేందుకు నమోదు చేసుకున్న అరులైన ఓటర్ల గుర్తించిన అధికారులు. ఈ కార్యక్రమంలో కారేపల్లి మండల ఎంపీడీవో సురేందర్ మండల ఎమ్మార్వో సంపత్ కుమార్ ఆధ్వర్యంలో రెండు రూట్ లను ఏర్పాటు చేశారు మొదటి రూట్ గ్రామాలలో గోప్యంగా, సురక్షితంగా, స్వేచ్ఛగా వృద్ధులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బూత్ స్థాయి అధికారి ద్వారా ఏ రోజు వారి ఇంటికి వస్తారో సమాచారం అందిస్తారని అధకారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది మాదారం గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేష్ అంగన్వాడి టీచర్ అనంతమ్మ పాల్గొనారు.

## రమేష్ నాయుడుకు టిడిపి నేతల నివాళి



**కారేపల్లి, మే 4,, ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన కారేపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంచి రమేష్ నాయుడు శుక్రవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం పలువురు టిడిపి నాయకులు కంచి రమేష్ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. టిడిపి కార్యకర్త నేతగా ఉండి అనేక సేవ కార్యక్రమాలు పాల్గొనడంతో పాటు పార్టీ శ్రేయస్సుకు రమేష్ విశేషంగా కృషి చేశాడని కొనియాడారు అదేవిధంగా కొంత ఆర్థిక సహాయం అందించి, వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని పేర్కొన్నారు. నివాళులర్పించిన వారిలో టిడిపి రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిధది మండేపూడి శ్రీనివాసరావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు పోలూరి రామారావు, బోడ మంగిలాల్, కాంగ్రెస్ నాయకులు యాకూబ్ అలీ తదితరులు ఉన్నారు.

# అప్పులు చేసి గ్రామం వదిలి వెళ్లిన 'జల్సారాయుడు '

## లబో దిబోమంటున్న బాధితులు

## రామానగరంలో కలకలం

సత్తుపల్లి, మే 4, ప్రభాతవార్త: జల్సాలకు, తిరగుళ్లకు, విందులు, వినోదాలకు అలవాటుపడి చేసే పనిలో అవసరానికి సరిపడా ఆధాయం రాకపోవడంతో

అందినకాడికి ఇచ్చిన వారి వద్ద నుండి లక్షలాది రూపాయలు వసూళ్లు చేసి తీరా వీరికి చెల్లించలేక రాత్రికి రాత్రి గ్రామం నుండి పరారైన జల్సారాయుడి ఉదంతం శనివారం వెలుగుచూసింది. వివరాల్లోకి వెళితే ....సత్తుపల్లి మండలం, రామానగరం గ్రామానికి చెందిన జల్సారాయుడు చిన్నాపాటి షాపు పెట్టుకొని జీవనం గడుపుతున్నాడు. జల్సాలకు అలవాటుపడి పట్టణాలకు కార్లలో అర్భాటంగా తిరుగతూ గ్రామంలో తన అవసరాలు తీరాలంటే పథకం ప్రకారం వడ్డీలు ఇస్తానని, నోట్లు రాసి వారి వద్ద నుండి లక్షలాది రూపాయలు తీసుకున్నాడని బాధితులు పేర్కొంటున్నారు. తీసుకున్న అప్పులు ఎక్కువ కావడంతో తిరిగి వీటిని చెల్లించడానికి అంత ఆధాయం లేక పోవడంతో జల్సారాయుడు చేసేదేమీ లేక గ్రామం నుండి గత రెండు రోజుల క్రితం రాత్రికి రాత్రే ఉడాయించినట్లు ప్రచారం జరుగుతుంది.



ఇతనికి సంతానం ఎవరూ లేక పోవడంతో భార్య, భర్తలు ఇద్దరు ఒక పథకం ప్రకారం గ్రామం విడిచి రాత్రి రాత్రే పరారయ్యారని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జల్సా రాయుడు గ్రామంలో ఎవరి వద్ద ఎంత డబ్బు తీసుకున్నాడు, ఎవరెవరికి నోట్లు రాసి ఇచ్చాడనే విషయం రెండు రోజుల్లో తెలిసే అవకాశం ఉంది. గ్రామంలో ఇలాంటి నమ్మక ద్రోహం మోసాలు కనిపెట్ట లేక పోతున్నామని పలువరు మేథావులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

### స్థలం అమ్మిన జల్సారాయుడు : -

కూలీ నాలీ చేసుకొని జీవిస్తున్న సామాన్యుల వద్ద రూ. 25 వేలు, రూ. 50 వేలు చొప్పున వడ్డీలకు తీసుకున్న వారికి కూడా ఈ వ్యక్తి పరారయ్యాడనే విషయం తెలుసుకొని ఆందోళనకు గురయ్యారు. రామానగరం, నాచారం గ్రామాల మధ్యలో ఉన్న తనకున్న ఖాళీస్థలం విక్రయానికి పెట్టి రూ. 12 లక్షలకు అమ్మగా, ఆ వచ్చిన డబ్బును ఓ పెద్ద మనిషి దగ్గర పెట్టిన వారందరికీ సర్దమని చెప్పి గ్రామం విడిచి భార్య, భర్తలు వెళ్లినట్లు ప్రచారం జరుగుతుంది. ఈ స్థలం అమ్మగా వచ్చిన రూ. 12 లక్షలు కూడా పట్టుకొని ఉడాయించడానికి ప్రయత్నించగా, గ్రామ పెద్దమనిషి మందలించి అసలు ఇవ్వకపోతే ఇవ్వకపోయావు ఈ డబ్బులో కొంత కొంత సర్దుమని చెప్పడంతో జల్సారాయుడు తలొగ్గి ఈ డబ్బు పెద్దమనిషికి ఇచ్చినట్లు తెలిసింది. గ్రామంలో చిన్నా, పెద్ద వద్ద నుండి అందినకాడికి రూ. 25 లక్షలు మేర అప్పులు చేసినట్లు తెలిసింది. వారందరికీ భూమి అమ్మగా వచ్చిన డబ్బును గ్రామానికి చెందిన ఓ రాజకీయ నాయకుడి ద్వారా ఆ నోటుల్లో రాసి ఉన్న డబ్బు కన్నా తగ్గించి ఇచ్చే విధంగా సర్దుబాట్లు జరుగుతున్నట్లు తెలిసింది. గ్రామంలో ఉంటూ చిరు వ్యాపారం చేసుకుంటూ

వడ్డీ ఇస్తానని, సామాన్యులను నమ్మించి తీసుకున్న డబ్బును జల్సాలకు ఖర్చు చేసి చెప్పా పెట్టకుండా రాత్రికి రాత్రే గ్రామం విడిచి వెళ్లడాన్ని అప్పు ఇచ్చిన వారంతా తీవ్ర ఆందోళన వ్యక్త చేస్తున్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## వేసవిలో కార్మికులకు పని వేళలు తగ్గించండి



సత్తుపల్లి, మే 4, ప్రభాతవార్త: రోజు రోజుకు ఎండలు తీవ్రంగా ఉన్న దృష్ట్యా కార్మికుల పని వేళలు తగ్గించాలని ఏఐటియుసి నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా శుక్రవారం జేవీఆర్ ఓసీలో ఒక కార్మికుడు ఎండ తీవ్రంగా ఉండటంతో పడిపోయాడని , అదే విధంగా రానున్న రోజుల్లో కార్మికులు, ఉద్యోగులకు ఎండ దెబ్బ తగిలే ప్రమాదం ఉన్న దృష్ట్యా పని వేళలు తగ్గించాలని జేవీఆర్ ఓసీ, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ ఆధ్వర్యంలో మేనేజర్ నర్సింహారావుకు శనివారం వినిపత్రం అందజేశారు. ఎండ తీవ్రత వల్ల శుక్రవారం ఓ కార్మికుడు సృహ కోల్పోయాడని చెబుతుంటే మేనేజర్ బీపీ వల్ల పడిపోయాడని చెప్పడంపై ఏఐటియుసి నాయకులు ఆయనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జేవీఆర్ ఓసీ కార్మికులు ఎదుర్కొంటున్న అధిక ఉష్ణోగ్రత సమస్యల పట్ల వినిపత్రం అందజేయడంతో పాటు వెంటనే జనరల్ షిప్ట ఉద్యోగుల పనివేళలు తగ్గించాలని వారు డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ధార భీమయ్య, ఆ సంఘం నాయకులు కంచె శ్రీనివాస్, కోటేశ్వరరావు, వనమా శంకర్,చారి పాల్గొన్నారు.

## సాయి స్ఫూర్తి కళాశాలలో విద్యార్థులకు ప్రతిభా పరీక్ష



సత్తుపల్లి, మే 4, ప్రభాతవార్త: ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థినీ, విద్యార్థులకు బి. గంగారం సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో సాయి స్ఫూర్తి స్టూడెంట్స్ స్కాలర్‌షిప్ ప్రోగ్రాంలో భాగంగా కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో శనివారం పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ ప్రతిభా పరీక్షకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండే కాకుండా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే వివిధ జిల్లాల నుండి మొత్తం 350 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరైనట్లు పరీక్షల కన్వీనర్ మరియు కళాశాల ప్రిన్సిపల్ డా. ఊటుకూరి శేషారత్నకుమారి మరియు కళాశాల ట్రిపుల్ విభాగాధిపతి కె. రామకృష్ణ ప్రసాద్ పత్రికలకు శనివారం తెలిపారు. ఈ పరీక్ష యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామీణ నిరుపేద ప్రతిభావంతులైన విద్యార్థినీ, విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యలో ప్రతిభావంతులుగా తీర్చి దిద్దే ఉద్దేశంలో సాయి స్ఫూర్తి మెరిట్ స్కాలర్‌షిప్ పథకం ద్వారా విద్యార్థినీ, విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా చేయాలనే సంకల్పంతో ప్రవేశ పెట్టడం జరిగిందని వారు అన్నారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త, హెట్రోడ్రగ్ కంపెనీ అధినేత, రాజ్య సభ సభ్యులు, సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ బండి పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద ప రీక్షలకు హాజరైన విద్యార్థినీ, విద్యార్థులను వర్చువల్‌గా అభినందించారు. అలాగే కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి ఈ రోజు పరీక్షకు హాజరు కాలేనటువంటి విద్యార్థినీ, విద్యార్థులకు మరో రోజు పరీక్ష నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

## గుండెపోటుతో ఓఎస్ మృతి

కల్లూరు, మే 4, ప్రభాతవార్త మండల పరిధిలోని పెద్దకోరుకొండి పశు సంవర్ధక శాఖ కార్యాలయం (ఓఎస్) ఆఫీస్ సబార్డినేట్ కె. సుమలత (45) శుక్రవారం గుండెపోటుతో మృతిచెందారు. ఆమె మరణంతో అసిస్టెంట్ డైరెక్టర్ భాను ప్రసాద్, కల్లూరు పశు వైద్యాధికారిణి మమత, పశు వైద్య సిబ్బంది, గోపాలమిత్రలు, పెద్దకోరుకొండి పాడి రైతులు తదితరులు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## చెట్టుపై నుండి జారిపడి వ్యక్తి మృతి

కల్లూరు, మే 4, ప్రభాతవార్త కల్లూరు మండలం ఖాన్‌ఖాన్‌పేటకు చెందిన దాసరి చిన్న రాములు (80) గత నెల 27వ తేదీన మామిడి కాయలు కోస్తుండగా ప్రమాదవశాత్తు జారీపడటంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. పలువురు ప్రముఖులు ఆయన భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ విషయమై కల్లూరు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్త చేస్తున్నట్లు తెలిపారు.

## ఉపాధి కూలీకి ప్రమాదం

కల్లూరు, మే 4, ప్రభాతవార్త కల్లూరు మండలం పెద్దకోరుకొండి గ్రామానికి చెందిన గూడ కవిత అనే ఉపాధి కూలీ చేస్తుండగా ప్రమాదం జరగటంతో చెన్నూరులోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యం అందించడంలో ఉపాధి హామి అధికారులు సిబ్బంది, నిర్లక్ష్యం వహిస్తున్నట్లు కుటుంబీకులు తెలిపారు. మధ్యాహ్నం సమయంలో ప్రమాదం జరగగా సాయంత్రం వరకు వారు స్పందించకపోవడంతో కుటుంబం వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అసలే పేదరికం ఆపై వైద్యంలో నిర్లక్ష్యం వహించడంతో కుటుంబం ఆందోళన వ్యక్తం చేస్తుంది.

## డీఐఈవో ఆంజనేయ రాజుకు సన్మానం

జనగామ టౌన్, మే 4 ప్రభాతవార్త : జనగామ జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్ సంఘం తరుపున డీఐఈవో కె.ఆంజనేయ రాజును ఘనంగా సన్మానించారు. ఇంటర్మీడియట్ ఫలితాలు వెలువడిన తరువాత ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో ఇంటర్‌ఫలితాలపై శనివారం డీఐఈవో కె.ఆంజనేయరాజు ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఇంటర్ ఫలితాలపై విశ్లేషణ నిర్వహిచారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ జనగామ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.మంజుల, జనగామ బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.రామస్వామి, స్టేషన్‌ఘన్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రాజిరెడ్డి, నర్మెట ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు, కొడకండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.శ్రీనివాస్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఇంటర్మీడియట్ ఫలితాలపై విశ్లేషణ నిర్వహించారు. అనంతరం జనగామ జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్ సంఘం తరుపున డీఐఈఓ కె.ఆంజనేయ రాజును ఘనంగా సన్మానించారు.

## కొనసాగుతున్న హోం ఓటింగ్



తల్లాడ, మే 4, ప్రభాతవార్త తల్లాడ మండలంలోని గొల్లగూడెం, మంగాపురం, కేశవాపురం, పినపాక, అంబేద్కర్ నగర్, కొడవటిమెట్ట గ్రామాల్లో హోం ఓటింగ్ కార్యక్రమం చేపట్టారు. 85 సంవత్సరాలు నిండిన వారి కోసం ఇంటి వద్దే ఓటు హక్కు కల్పించడం కోసం ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు అధికారులు మండుటెండను సైతం లెక్కచేయకుండా ఓటింగ్ చేపట్టారు. నాలుగు రోజుల పాటు ఈ కార్యక్రమం చేపట్టనున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ యం. చంద్రమౌళి, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, ఎస్ఐ జేవీఆర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు దర్గయ్యకు నివాళులు

తల్లాడ, మే 4, ప్రభాతవార్త టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సత్తుపల్లి డివిజన్ కమిటి ఉపాధ్యక్షులు, పలు పత్రికల్లో విలేకరిగా విధులు నిర్వహించి, అనారోగ్యంతో మృతిచెందిన తాళ్ళూరి దర్గయ్యకు శనివారం తల్లాడ జర్నలిస్టులు నివాళులర్పించారు. సీనియర్ పాత్రికేయులు ఎండి. బహదూర్, టీకె. ప్రసన్నన్ తదితరులు దర్గయ్య పార్థివదేహానికి నివాళులర్పించి, దర్గయ్య కుటుంబానికి అండగా ఉంటామని, ప్రభుత్వపరంగా ఆదుకుంటామని తెలిపారు.



నివాళులర్పించిన వారిలో జర్నలిస్టులు గొడ్ల బాబురావు, దేవబత్తిని సీతారాములు, వేము విజయ్, కొత్తపల్లి విజయ్ తదితరులు ఉన్నారు.

## రజక సంఘం నాయకులు నివాళులు...

జర్నలిస్టు తాళ్ళూరి దర్గయ్య మృతిపట్ల రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు మచ్చింతల నరసింహారావు, ముచ్చింతల చెన్నయ్య, తాళ్ళూరి చెన్నకేశవులు, ముచ్చింతల ఎల్లారావు, కొమరాజుల రాము, గ్రామ సంఘం అధ్యక్షులు తాళ్ళూరి బల్లిరాములు, కార్యదర్శి తాళ్ళూరి నరసింహారావు, తాళ్ళూరి రాములు, పావురాల కృష్ణ తదితరులు ఉన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని పోలీసుల ఫ్లాగ్‌మార్చ్



జనగామ టౌన్, మే 4 (ప్రభాతవార్త :

శాంతిభద్రతల నడుమ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని జనగామ డీసీపీ పి.సీతారాం అన్నారు. శనివారం వరంగల్ కమిషనర్ ఆదేశాల మేరకు కేంద్ర బలగాలతో జనగామ ఏసీపీ అంకిత్‌కుమార్ సమక్షంలో పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును నిర్వహించుకోవాలని జనగామ పట్టణంలోని పలు వీధులలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఏసీపీ అంకిత్‌కుమార్ మాట్లాడుతూ ఓటుహక్కును ప్రతీ ఒక్కరూ నిర్వహించుకుని బాధ్యతగల ప్రజలుగా మెలగాలని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతీ ఒక్కరూ నిబంధనలను పాటించాలని అన్నారు. ఎన్నికల్లో ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు తావివ్వకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే కఠినచర్యలు తప్పవని ఈసందర్భంగా హెచ్చరించారు. ఓటుహక్కుపై ప్రజల్లో అవగాహన చైతన్యం తీసుకవచ్చేందుకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికలు సజావుగా నిర్వహించుకునేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తిచేశారు. ఫ్లాగ్‌మార్చ్‌లో జనగామ, నర్మెట సీఐ లు ఎల్.రఘుపతి, ఎస్ఐలు సృజన్, భరత్, కేంద్రబలగాలతోపాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వరుస దొంగతనాలుచేస్తున్న దొంగ అరెస్ట్



జనగామ టౌన్, మే 4 (ప్రభాతవార్త :

వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగను అరెస్టుచేసి రిమాండ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. శనివారం జనగామ సీఐ ఎల్.రఘుపతిరెడ్డి తెలిపిన వివరాల మేరకు జనగామ పట్టణానికి చెందిన సులేగాం రాఘవేంద్ర (35) అనే వ్యక్తి గతంలో మోటారుసైకిల్ దొంగతనాలకు పాల్పడగా జనగామ పోలీసులు అతడిని అరెస్టు చేసి జైలు పంపించారని తెలిపారు. అతడు జైలు నుంచి విడుదల అయ్యాక కారు డ్రైవింగ్ చేస్తున్నాడని, కారు డ్రైవింగ్ చేయడం వలన వచ్చే డబ్బులు అతని కుటుంబ పోషణకు సరిపోకపోవడంతో తిరిగి దొంగతనాలు చేద్దామని నిర్ణయించుకుని జనగామ పట్టణంలోని శ్రీనగర్‌కాలనీలో ఒక ఇంటికి తాళం వేసి ఉండగా ఆ ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లోని 32ఇంచుల టీసీఎల్ స్మార్ట్ టీవీని దొంగిలించినట్లు తెలిపారు. శనివారం సులేగాం రాఘవేంద్రను జనగామ ఎస్ఐ ఎం.భరత్ అరెస్టుచేసి రిమాండ్ చేయడం జరిగిందన్నారు.

## రోహిత్ కేసుపై పునర్విచారణ చేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, మే 4 (ప్రభాతవార్త :

గత ఏడేళ్లక్రితం హెచ్‌సీయూలో పీహెచ్‌డీ స్కాలర్ విద్యార్థి అయిన రోహిత్ వేముల వీసీ అప్పారావు ఇబ్బందులను తాళలేక ఆత్మహత్య చేసుకున్న కేసు విచారణ ఏడుసంవత్సరాల తరువాత కోర్టులో విచారణ సందర్భంగా రోహిత్ వేముల ఎస్సీకాదని పోలీసులు సమర్పించిన నివేదికను తప్పుడు నివేదికగా భావిస్తూ కేసును పునర్విచారణ చేయాలని పీడీఎస్‌యు కేయూ కార్యవర్గం డిమాండ్ చేసింది. శనివారం కార్యక్రమంలో కేయూ అధ్యక్షులు ఉడుత గణేష్, ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ హెచ్‌సీయులో రోహిత్ వేముల ఆత్మహత్య దేశవ్యాప్తంగా అప్పట్లో సంచలనం సృష్టించింది. వెలివాడ పేరుతో విద్యార్థి, ప్రజాసంఘాలు పెద్దఎత్తున ఉద్యమాలు చేశారు. అనంతరం వేసిన కమిటీలు అన్ని రోహిత్ వేముల ఎస్సీ అని తేల్చి చెప్పాయి. కానీ ఏడుసంవత్సరాల తరువాత జరిగే విచారణలో రోహిత్ వేముల ఎస్సీకాదని పోలీసులు ఇచ్చిన నివేదిక ఆధారంగా కోర్టు కేసు కొట్టివేయడం అనేది బాధాకరమైన విషయం అన్నారు.

## యువకులు రక్తదానం, పేద పిల్లలకు దుస్తుల పంపిణీ



మిర్యాలగూడ, మే 4 (ప్రభాతవార్త

నేటి సమాజంలో యువత దేశ మహనీయుల సేవలను స్ఫూర్తిగా తీసుకుని పనిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)అన్నారు. పట్టణంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. తన జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంపులో గల లైబ్రరీలో శనివారం గ్రూప్- పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు గ్రూప్ మెటీరియల్, నోట్ పుస్తకాలను ఎమ్మెల్యే బిఎల్ఆర్ చేతులమీదుగా



అందజేశారు. అనంతరం సుమారు వందమంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దీరావత్ స్కైలాబ్‌నాయక్, పిసిసి సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య, డిసిసి ప్రధానకార్యదర్శిచిలుకూరి బాలు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, అర్జున్, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి,వందిరి అనిత, చల్లా నాగమ్మవెంకన్నయాదవ్, రుణాల్‌రెడ్డి, రవినాయక్, నాయకులు కొడిరెక్క ఇంద్రకుమారన, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజారుద్దీన్,ఎంపిటిసిలఫోరం జిల్లా కార్యదర్శి బెజ్జం సాయి,మంగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

యవజన కాంగ్రెస్ అధ్వర్యంలో..

మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) జన్మదిన వేడుకల సందర్భంగా మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్ గ్రామపంచాయతీ పరిధిలోనిగుబ్బికాలనీలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి సహకారంతో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ అజారుద్దీన్ అధ్వర్యంలో గూబ్బికాలనీ పిల్లలకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ చేతులమీదుగా దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం కేక్‌కట్ చేసి చిన్నారులకు, స్థానికులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, రామకృష్ణ, పట్టణ వైస్ ప్రెసిడెంట్ సికిందర్, అబ్దుల్లా, ఫర్వేజ్‌ఖాన్, కోదాటి అనిల్, అమర్, నాగరాజు, ఇమ్రాన్, చిలుక విజయ్, బ్రదర్స్ పాల్గొన్నారు.

## కూరగాయల పంపిణీ

మిర్యాలగూడ, మే 4 (ప్రభాతవార్త



మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం దామరచర్లలో గాలం వెంకన్నయాదవ్ అధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందికి ఉచితంగా కూరగాయలు పంపిణీ చేశారు.దామరచర్ల సెంటర్లో మజ్జిగ ప్యాకెట్లు పంపిణి చేపట్టారు. ప్రాథమి వైద్యశాఖలో రోగులకు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శినాగునాయక్, ఎంపిపి నందినిరవితేజ, మాజీ సర్పంచులు బంటు కిరణ్, అంజిరెడ్డి, మండల పార్టీ వర్కింగ్‌ప్రెసిడెంట్ కందుల నర్సింహ్మారెడ్డి, ధనావత్ సిద్దునాయక్, కిషన్‌నాయక్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, మన్నెం నాగయ్య, మోహన్‌నాయక్, ఒర్సు వెంకటేశ్వర్లు, పరంగి సురేష్, కోటిరెడ్డి, యూత్ గాలం వేణు, మధుయాదవ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి -మధుకాన్ షుగర్స్ ఎండి నామా కృష్ణయ్య వెల్లడి



నేలకొండపల్లి, మే 4 (ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని మధుకాన్ షుగర్స్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ నామా కృష్ణయ్య వెల్లడించారు. శనివారం మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ సంస్థ నందు ఆఫ్యాక్టరీ ఎండి నామా కృష్ణయ్య జన్మదినోత్సవం పురస్కరించుకుని ఫ్యాక్టరీ ఉద్యోగులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో ఫ్యాక్టరీ ఎండి నామా కృష్ణయ్య బర్త్‌డేకేకును కటిచేసి అందరికి పంచి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా తలసేమియ వ్యాధి బాధితుల కోసం ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఆఫ్యాక్టరీ ఉద్యోగులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసారు. ఈ కార్యక్రమంలో మధుకాన్ షుగర్స్ ఏవిపి వై.కోటయ్య, సీనియర్ జిఎం ఫైనాన్స్ ఎస్.వెంకటేశ్వర్లు, హెచ్ఆర్ మేనేజర్ ఎం.నరేష్, పలువురు ఫ్యాక్టరీ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.


## భార్య మందలించినందుకు భర్త ఆత్మహత్య

కామేపల్లి, మే 4 (ప్రభాతవార్త :

మద్యానికి బానిసై కుటుంబ పోషణను పట్టించుకోకుండా తిరుగుతున్న భర్తను భార్య మందలించటంతో మనస్థాపం చెంది ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కామేపల్లి మండలం బాసిత్ నగర్ గ్రామంలో చోటుచేసుకుంది.అందుకు సంబంధించిన వివరములు ఎస్సై పి.ప్రవీణ్ కుమార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి. బదావత్ రవి (38) మద్యానికి బానిస అయ్యాడు.గత కొంతకాలంగా కుటుంబ పోషణను కూడా పట్టించుకోకుండా తిరుగుతున్నాడు.ఈ నేపథ్యంలో భార్య సుశీల ఎందుకు మద్యం తాగుతున్నావని మందలించినందుకు మనస్థాపం చెంది కలుపు మందు సేవించి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు.దీంతో కుటుంబీకులు చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ మృతుని భార్య సుశీల స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మృతదేహానికిపోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి.ప్రవీణ్ కుమార్ శనివారం తెలిపారు.

## రేవంత్ రెడ్డి ని కలిసిన గోపాల్ రెడ్డి

కామేపల్లి, మే 4 (ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని కామేపల్లి మండలం పాత లింగాల గ్రామానికి చెందిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి శనివారం కలిశారు పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల కాంగ్రెస్ అభ్యర్థులు రఘురాం రెడ్డి,పోరిక బలరాం నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ కొత్తగూడెం స్టేడియంలో నిర్వహించిన జన జాతర సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డిని గోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు ఆప్యాయంగా పలకరించుకున్నారు.యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.పార్టీ అభ్యర్థుల విజయానికి పార్టీ శ్రేణులను ఎప్పటికప్పుడు చైతన్య పరుస్తూ విజయం వైపు పయనించాలని సీఎం రేవంత్ గోపాల్ రెడ్డికి సూచించారు.

# పోలింగ్ కేంద్రాల వారీగా ఈవీఎం యంత్రాల కేటాయింపు పూర్తి

**- ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**



ఖమ్మం, మే 4, ప్రభాతవార్త: లోక్‌సభ ఎన్నికల పోలింగ్ కేంద్రాల వారీగా పారదర్శకంగా ఈవిఎం యంత్రాల కేటాయింపు పూర్తి చేసినట్లు ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. శనివారం ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఖమ్మంలో లోక్‌సభ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా.సంజయ్ జి కోల్టేతో కలిసి ఈవిఎం యంత్రాల రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంటు పరిధిలో ఉన్న 7అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా మొదటి దశలో ఈవిఎం యంత్రాలను సంబంధిత జిల్లా ఎన్నికల అధికారులు మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియలో అసెంబ్లీ సెగ్మెంట్లకు కేటాయించిన ఈవీఎం యంత్రాలను పోలింగ్ కేంద్రాల వారీగా పారదర్శకంగా ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్ ఉపయోగించి కేటాయించడం జరిగిందని రిటర్నింగ్ అధికారి తెలిపారు. రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియలో పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవిఎం యంత్రాలు అదే విధంగా ఈవిఎం యంత్రాల వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేసినట్లు తెలిపారు. ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 355పోలింగ్ కేంద్రాలు, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్‌లో 290, మధిర అసెంబ్లీ సెగ్మెంట్‌లో 268, వైరా అసెంబ్లీ సెగ్మెంట్‌లో 252, సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్‌లో 294, కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్‌లో 184 పోలింగ్ కేంద్రాలకు తలా 3బ్యాలెట్ యూనిట్లు, 1కంట్రోల్ యూనిట్, 1వివిప్యాట్‌లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్‌లైన్ విధానం ద్వారా పారదర్శకంగా ర్యాండమైజేషన్ చేసి కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్‌సురభి, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి చీకటి రాంబాబు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎ.గోపాల్‌రావు, బిజెపిపార్టీ ప్రతినిధి జిఎస్ఆర్‌ఏ విద్యాసాగర్, స్వతంత్ర అభ్యర్థులు చిట్టిమల్లు, జోగ్రామ్, ఎం.రవిచందర్ చౌహాన్, పార్టీల అభ్యర్థుల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## నేత్రపర్వంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :




భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్మ్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిక, సుముహూర్తం, మాంగల్యపూజ, మాంగల్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# ముంచేసిన వాన...

- అకాల వర్షం... అపార నష్టం...
- కూలిపోయిన రేకుల ఇళ్లు.. లబోదిబో మన్న బాధితులు
- గూడు లేక రోడ్డున పడ్డ వైనం
- పంటలను కాపాడుకునేందుకు పరుగులు తీసిన రైతన్నలు
- అంధకారంలో మారుమూల గ్రామాలు







కొత్తగూడెం, మే 4 - ప్రభాతవార్త: అకాల వర్షం .. అపార నష్టాన్ని తెచ్చి పెట్టింది. అసలు ఏం జరుగుతుందో... ఏమో అని తెలుసుకుని తేరుకునే లోపే జరగాల్సిన నష్టం అంతా జరిగిపోయింది... ఉదయం నుంచి ఒకటే ఉబ్బరీత.. ఉక్కపోత, ఎండ తీవ్రతతో జనం అల్లాడుతుంటే... మధ్యాహ్నం 3 గంటల నుంచి కొంచెం చల్లబడింది... హమ్మయ్య ఇక సేద తీరొచ్చు అనుకునే లోపే ఈదురు గాలులు మొదలయ్యాయి. బలమైన గాలులు వీచడంతో చెట్లకొమ్మలు, భారీ వృక్షాలు నేలకొరిగాయి. చెట్లన్నీ రోడ్డుకు అడ్డగా, విద్యుత్ స్థంభాలపై పడిపోవడంతో విద్యుత్ సరఫరా లేక మారు మూల గ్రామాలన్నీ అంధకారంలో రాత్రంతా గడపాల్సి వచ్చింది. విద్యుత్ అధికారులు సైతం వెంటనే రంగంలోకిదిగారు కానీ పూర్తిస్థాయిలో పనులు కాకపోవడంతో వారు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించలేకపోయారు.

జిల్లాకేంద్రమైన కొత్తగూడెంతో పాటు పరిసర ప్రాంతాలు, మండలాల్లో శనివారం సాయంత్రం కురిసిన వర్షం బీభత్సం సృష్టించింది. భారీ ఈదురు గాలులు, ఆ తర్వాత వడగండ్ల వాన రాకవడంతో రేకుల షెడ్లు అన్ని లేచిపోయాయి. గాలి వేగానికి ఇంటిపైకప్పు రేకులు లేచిపోవడంతో ప్రజలు భయంతో బయటికి పరుగులు తీశారు. అసలు ఏం జరుగుతుందో ఏమో కూడా తెలియని అమోయమంలో పడ్డారు. తర్వాత తేరుకొని చూసి బోరున విలపించారు. పాల్వంచ, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, చంద్రుగొండ తదితర మండలాల్లో గాలివాన బీభత్సం సృష్టించింది. నిరుపేదలు ఆశ్రయం కోసం ఏదో రేకులతో ఏర్పాటు చేసుకున్న రేకుల షెడ్లు కూలిపోవడంతో వారంతా రోడ్డున పడ్డారు. కట్టుకున్న బట్టలే మిగిలాయి.. అంతా గృహోపకరణాలు వర్షాని తడిసి, కొన్ని గాలిదుమారానికి పగిలిపోయాయి. ప్రభుత్వ సాయం కోసం బాధితులు ఎదురుచూస్తున్నారు.

**- గూడు లేక రోడ్డున పడ్డ వైనం**

జిల్లాలోని పలు మండలాల్లో, పంచాయతీల్లో గాలిదుమారం, భారీ వర్షం బీభత్సం సృష్టించింది. సుజాతనగర్ మండలం గరీబ్‌పేట పంచాయతీ లక్ష్మీపురంతండా గ్రామంలో గాలిదుమారానికి బానోత్ శారద అనే మహిళ రేకుల ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. గోడలుగా ఏర్పాటు చేసుకున్న రేకులు మాత్రమే మిగిలాయి. పైకప్పు రేకులు మొత్తం గాలికి లేచిపోయి పగిలిపోయాయి. ఇంట్లో ఉన్న టీవీ, ఇతర గృహోపకరణాలు, ఆహార ధాన్యాలు అన్ని తడిసిపోయాయి. దీంతో సదరు మహిళ బోరున విలపించారు. పంచాయతీ కార్యదర్శి విజయ్ ఫోన్ ద్వారా బాధితురాలిని పరామర్శించారు. పునరావాసం కల్పించారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని అశోక్‌నగర్‌కు చెందిన ఇల్లు కూలిపోయింది. రేకులు పగిలిపోవడంతో పాటు గోడ పూర్తిగా కూలిపోయింది. చంద్రుగొండ మండలంలోని అయ్యన్నపాలెం గ్రామం ఎస్సీ కాలనీలో పిడమర్తి ఇస్సాకుకు చెందిన రేకుల ఇల్లు కూలిపోయింది. రైతుల పంటలకు కూడా తీవ్ర నష్టం వాటిల్లింది. మామిడి కాయలన్నీ నేలరాలాయి. కల్లాల్లో ఉన్న ధాన్యం పూర్తిగా తడిసిపోయింది.

## రానున్న ఐదేళ్లలో వంద మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి

**- భవిష్యత్ ప్రణాళికపై ఒకరోజు వర్క్‌షాప్**



కొత్తగూడెం, మే 4 - ప్రభాతవార్త: సింగరేణి సంస్థ సీఎండీ బలరాం ఆదేశాల మేరకు సంస్థ 2029-30 ఆర్థిక సంవత్సరం లోపు వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యం వంద మిలియన్ టన్నుల దిశగా పయనించడానికి, 2024-25 ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తిలో పది శాతం వృద్ధిని సాధించడానికి తీసుకోవాల్సిన భవిష్యత్ ప్రణాళికపై చర్చలను తీసుకోవడానికి సీపీపీ, హెచ్ఆర్‌డీ డిపార్ట్‌మెంట్ల ఆధ్వర్యంలో ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. కొత్తగూడెం రీజియన్‌లోని కార్పొరేట్, కొత్తగూడెం, మణుగూరు, ఇల్లెందు ఏరియాల, శాఖల జీఎంలు, గనుల మేనేజర్లు, ప్రాజెక్టు మేనేజర్లు, డిపార్ట్‌మెంట్ల అధిపతులతో ఇల్లెందు క్లబ్‌లో జీఎం సీపీపీ జక్కం రమేష్ అధ్యక్షతన జరిగిన వర్క్‌షాప్‌లో డైరెక్టర్లు ఎన్‌వీకే శ్రీనివాస్, డి.సత్యనారాయణరావు, వెంకటేశ్వర్‌రెడ్డిలు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. దేశ విద్యుత్, బొగ్గు వినియోగ అవసరాల దృష్ట్యా సింగరేణి సంస్థ భవిష్యత్తులో వంద మిలియన్ టన్నుల బొగునగ ఉత్పత్తి చేయడం చాలా అవసరమం అని, ఆ దిశగా వివిధ విభాగాలలో రక్షణ సూత్రాలు పాటిస్తూ ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుకోవడానికి సీఎండీ బలరాం ఆదేశానుసారం ఆరు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తిలోనే కాకుండా థర్మల్, సోలార్, జియో థర్మల్ ఉత్పత్తిలో కూడా అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ఈ వర్క్‌షాప్‌లో డైరెక్టర్లతో పాటు జీఎంలు దుర్గం రాంచందర్, శాలేంరాజు, జాన్ ఆనంద్, రవికుమార్, హబీబ్ హుస్సేన్, గురువయ్య, జేపీఎల్ గణపతి, సురేష్‌బాబు, నవీన్‌కుమార్, దామోదర్‌రావు, వెంకయ్య, రఘురామిరెడ్డి, సుబ్బారావు, మోహన్‌రెడ్డి, రాజు, బసవప్పరెడ్డి, జానకీరాం, సుశాంత్ సహా తదితరులు పాల్గొన్నారు.